





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 16, సెప్టెంబర్ 2025



# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- టీయూడబ్ల్యూజే డిమాండ్
- కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన
- కలెక్టరేట్ ఏఓ, ఎస్ పికి వినతిపత్రం అందజేత

2 లో..



కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతపై ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో రైతుల చేత అభిప్రాయ సేకరణ చేస్తున్న టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో వెన్న సాంబశివరావు కెమెరామెన్ నాగరాజు ల పైన కొనిజర్ల పోలీసులు కేసు నమోదు చేయడానికి నిరసిస్తూ టి జే ఎఫ్ అను బంధ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యం లో సోమవారం పాల్వంచ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

## ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తు చేయండి

నెలవారీ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2 లో..



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్ష పడేలా చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నెలవారీ నేర సమీక్షా సమావేశం జరిగింది.

2 లో..

- టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన
- భారీగా హాజరైన విలేకరులు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

2 లో..



ఖమ్మం సూర్య బ్యూరో : జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రశ్నిస్తూ నినాదాలతో హెూరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు.

## గ్రామపాలనాధికారులు ప్రజలకు మెరుగైన సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి
- గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ ఆర్డర్ లు అందజేసిన జిల్లా కలెక్టర్

2 లో..



ఖమ్మం సూర్య బ్యూరో : నిస్వార్ధంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

## అంతర్ పంటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో..

ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అంతర పంటల సాగుతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం ములకలపల్లి మండలం మూక మామిడి పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వెదురు సాగును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు.

# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి



ఉపసంహరించుకోని పక్షంలో జర్నలిస్టులంతా ఏకమై ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ ఏఓ రామకృష్ణ, జిల్లా ఎస్పీ బి.రోహిత్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కృష్ణ గోవింద్, ప్రభాకర్ రెడ్డి, టీవీ 9రవి, సీమకుర్తి రామకృష్ణ, రవీంద్ర, ఆవుల కోటేష్, ప్రవీణ్, ఈశ్వర్, రాము, రాజ్ కుమార్ తాండ్ర, రాందాస్ నాయక్, దుర్గ,సురేష్, కవటం శ్రీనివాస్, చంద్ర శేఖర్, నరేష్, కొట్టి నవీన్,వీరు నాయక్, క్రాంతి, శ్యామ్, సతీష్, ఇల్లందు పాత్రికేయులు



తక్షణమే సాంబశివరావు, నాగరాజు లపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు చంద్ర నరసింహారావు, గుర్రం రాజేష్ లు డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవేంద్రరావులు మాట్లాడుతూ ప్రభుత్వం కక్షపూరితంగా జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. జర్నలిస్టులకు సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, టీఎస్ యుడబ్ల్యూజే రాష్ట్ర నాయ కులు జునుమాల రమేష్, ఫెడరేషన్ జిల్లా నాయకులు వెంకట్, టియుడబ్ల్యుజే జిల్లా కార్యదర్శి ఎండి షఫీ,టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వర రావు, సమ్మయ్య గౌడ్ లు మాట్లాడారు. కేసులను రాధా కృష్ణ, పాల్వంచ నాయకులు ఆర్ సంజీవ్ కుమార్, తోట రామకృష్ణ, తోట శ్రీనివాస రావు, అల్లాడ రమేష్, సయ్యద్ నజీ ర్, ఫణి, సంతోష్ జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన





భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కావాలని, దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు. ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు..**

టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో... టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.

**నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన...**

తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావు తో పాటు ఆ ఛానల్ కెమెరామెన్ మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, చానళ్ల కు చెందిన జర్నలిస్టులు, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో టియుడబ్ల్యుజే టీజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కె హరీష్ మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్,రాజ్ న్యూస్ ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్టివి జిల్లా ఇన్చార్జి ఉదయ్, శేఖర్ టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు ఎలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, వీడియో జర్నలిస్ట్ నాయకులు పృథ్వీ, రంగ నాగేశ్వరరావు గణేష్ సుధాకర్ సతీష్ వినయ్ సంతోష్ కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు వెంకటకృష్ణ అంతోటి శ్రీనివాస్ శ్రీనివాసరెడ్డి నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్ మహేందర్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్ మీడియా ప్రతినిధులు శ్రీధర్ నారాయణ సత్యనారాయణ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ పంటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం...

ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు కనితి భద్రయ్య, కనితి రాధా, కనితి పొట్టమ్మల పొలాల్లో స్వయంగా వెదురు మొక్కలు నాటి, గ్రామీణ వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం మొగరాల గొప్ప గ్రామంలో రైతు కీసర సుజాత వెదురు సాగును మొక్కను నాటి ప్రారంభించారు .అనంతరం కుంద్రు వెంకటమ్మ ఎకరం పొలంలో సాగు చేస్తున్న మునగ తోటను, గడ్డం వారి గుంపు గ్రామంలో రైతు కొమ్ము బుచ్చన్న సాగు చేస్తున్న రెండెకరాల మునగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ , “ప్రతి రైతు సంప్రదాయ పంటలతో పాటు కొత్త పంటలను ప్రయత్నించాలి. అంతర్ పంటల సాగు ద్వారా తక్కువ భూమిలోనూ అధిక ఆదాయం పొందవచ్చు. ఆయిల్ పామ్ తోటల్లో మునగ, బెండలను వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది. వెదురు సాగులో పెసలు, బొబ్బర్లు, మినుములు, రాగి వంటి పంటలు వేసుకుంటే కుటుంబ ఆదాయం మరింతగా పెరుగుతుందన్నారు. రైతు వేసే ప్రతి పంట కేవలం మీ కుటుంబానికే కాదు, గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుంది. కొత్త పంటలపై నమ్మకం పెట్టుకుని సాగు చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి. వెదురు సాగుకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మీరు పండించే వెదురును బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ ద్వారా తయారీ ఉత్పత్తులకు వినియోగించి సులభంగా మార్కెటింగ్ చేయవచ్చు. దీని ద్వారా మీరు స్థిరమైన ఆదాయం పొందడమే కాకుండా గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కూడా సృష్టించవచ్చు అని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ మూక మామిడి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏటీఎం వెంకయ్య, ఏపీవో హుస్సేన్, ఎల్ డి ఎం సమ్మక్క, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తు చేయండి

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. కేసుల విచారణలో జాప్యం సహించబోనని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు.అదేవిధంగా డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.గంజాయి, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హాట్‌స్పాట్స్‌ను గుర్తించి గంజాయి రవాణా చేసే వారు, సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాపర్టీ కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి నేరస్తులను పట్టుకుని సొత్తు రికవరీ చేసి బాధితులకు అందించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం విభాగాల వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపాలనాధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...


కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు సోమవారం పోస్టింగ్ ఆర్డర్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. జిల్లాలో 299 క్లస్టర్ లకు గాను 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టింగు ఇచ్చినట్లు తెలిపారు.గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు, పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, నూతన గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

మంగళవారం 16, సెప్టెంబర్ 2025

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని వెంటనే ఆపండి

-పూర్తి ఆధారాలు వారంలో కోర్టుకు అందించండి..
-ఆర్టీసీ న్యాయవాదికి సూచించిన హైకోర్టు జస్టిస్ భీమపాక నగేష్..







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – బస్టాండ్ లో బంకు నిర్మాణాన్ని తక్షణమే ఆపి బంకు నిర్మాణానికి ఉన్న పూర్తి ఆధారాలతో కోర్టుకు వారం రోజులలో కౌంటర్ దాఖలు చేయాలని ఆర్టీసీ తరపున వాదించే న్యాయవాదికి హైకోర్టు జస్టిస్ భీమపాక నగేష్ సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో పట్టణ ప్రజల అనుమతి లేకుండా.. గ్రామపంచాయతీ అనుమతులు ఇవ్వకుండా గ్రామసభలు నిర్వహించకుండా ఆర్టీసీ అధికారులు ప్రైవేటు వ్యక్తులకు పెట్రోల్ బంకు నిర్మాణానికి లీజుకు ఇచ్చారు. గత ఆరు నెలలుగా పెట్రోల్ బంకు నిర్మాణానికి వ్యతిరేకంగా పట్టణ ప్రజలు, గ్రామ యువకులు చేపట్టిన ఉద్యమంలో భాగంగా స్థానికుల సహకారంతో సీనియర్ జర్నలిస్టు గోళ్ళ వెంకటేశ్వరరావు (జిపి) తనయుడు, న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ ఆగస్ట్ 19వ తేదీన హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. నెల రోజులుగా హైకోర్టు న్యాయవాదులు బుర్ర శిరీష, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ పెట్రోల్ బంక్ అక్రమ నిర్మాణం పై వాదావాదాలు తెలియజేస్తూ హైకోర్టులో న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ఎటువంటి గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న పెట్రోల్ బంకును తక్షణమే ఆపివేయాలని హైకోర్టు జస్టిస్ భీమపాక నగేష్ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే బస్సులను దమ్మపేట బస్టాండులోనికి రానివ్వకుండా నిర్లక్ష్యంతో బస్టాండ్ ను శిథిలావస్థకు చేర్చిన ఆర్టీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. పట్టణ ప్రజల అంగీకారం లేకుండా గ్రామపంచాయతీ విధి విధానాలకు వ్యతిరేకంగా ఆర్టీసీ అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తూ యుద్ధ ప్రాతిపదికన పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టడం పట్ల స్థానిక యువకులు, స్థానిక పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డిని పెట్రోల్ బంకు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా అని అడిగితే బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు తీసుకోలేదని పంచాయతీ అధికారి తెలపటం పట్ల ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్య వైఖరికి పట్టణ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న భారీ చెట్లను సైతం జెసిబి లతో తొలగించి పర్యావరణానికి హాని వాటిల్లే విధంగా అధికారులు ప్రవర్తించడం పట్ల పట్టణ ప్రజలు ఫైర్ అవుతున్నారు..





**-గ్రామస్తుల సహకారంతోనే కోర్టులో రిట్ పిటిషన్ వేసాం..**
**-న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్**

బస్టాండ్ ప్రాంగణంలో గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్న పెట్రోల్ బంకు సమస్యకు గ్రామస్తుల సహకారంతోనే హైకోర్టులో రిట్ పిటిషన్ వేశామని హైకోర్టు న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ తెలిపారు. హైకోర్టు జస్టిస్ భీమపాక నగేష్ తక్షణమే పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపాలంటూ సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఆర్టీసీ తరపున వాదించే న్యాయవాదికి వారం రోజులు గడువు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. వారం రోజులలో సరైన ఆధారాలతో కోర్టుకు రావాలని హైకోర్టు జస్టిస్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రిట్ పిటిషన్ వేయడానికి గ్రామ పెద్దలు అత్యం వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ రహీం, పట్టణ యువకులు అందించిన సహకారాలు మరువలేనివని అన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక లక్ష్మీదేవిపల్లి లోని త్రివేణి స్కూల్లో ఇంజనీర్ల దినోత్సవంను 15 సెప్టెంబర్ 2025 న ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను భారతరత్న గ్రహీత, విశిష్ట ఇంజనీర్, రాజనీతిజ్ఞుడు అయిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆచరించారు. ఈ కార్యక్రమంలో సర్ ఎం. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన దేశ నిర్మాణానికి చేసిన కృషి, ఇంజనీరింగ్ రంగంలో అందించిన ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులు స్కిట్లు, ప్రసంగాలు చేసి ఇంజనీర్ల పాత్రను సమాజ నిర్మాణంలో, ఆధునిక సాంకేతిక అభివృద్ధిలో వివరించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను స్ఫూర్తి నింపుతూ, ఆవిష్కరణ, కృషి, సమస్యల పరిష్కారం వంటి విలువలను అలవరచుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు సాంకేతిక ఆలోచనలను పెంపొందించేందుకు పోస్టర్ మేకింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ తన సందేశంలో ఇంజనీర్లు దేశ అభివృద్ధికి వెన్నెముక అని, విద్యార్థులు చిన్న వయసులోనే శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. త్రివేణి స్కూల్లో జరిగిన ఈ వేడుక భారతదేశ మహనీయ ఇంజనీరికి నివాళులర్పించడమే కాకుండా విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలపై ప్రేరణ నింపింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతాజి పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు దసరా ఇన్సెంటివ్ ఇవ్వండి

**-హెచ్-142 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు**

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)– దసరా పండగను పురస్కరించుకొని విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు 15 రోజుల ఇన్సెంటివ్ ను, జూలై 2025 నుండి రావలసిన కరువు భత్యం (డి ఏ )ను ట్రాన్స్కో, జన్కో, డిస్కమ్స్ యాజమాన్యాలు విడుదల చేయాలని( హెచ్– 142) యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె వి రామారావు కోరారు. సోమవారం కేటీపీయస్ ఏ కాలనీలోని సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో రామారావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో గతంలో దసరా పండుగకు 15 రోజుల ఇన్సెంటివ్ ను విద్యుత్ ఉద్యోగులకు ఇచ్చే ఆనవాయితీ ఉండేదని, కానీ యాజమాన్యాలు గత 7 సంవత్సరాల నుండి ఇన్సెంటివ్ ను నిలిపివేశారని ఇప్పుడు నూతనంగా విద్యుత్ యాజమాన్యాలకు కొత్త సీఎండీలు బాధ్యతలు తీసుకోవడం శుభ పరిణామంగా భావిస్తూ ఈసారన్నా విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు దసరా పండుగను పురస్కరించుకొని 15 రోజుల ఇన్సెంటివ్ ను, జూలై 2025 నుండి రావలసిన (డి ఏ) ను విడుదల చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కు, ట్రాన్స్కో,జెన్కో, డిస్కమ్ ల సీఎండీలకు లేఖను పంపించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎస్ శ్రీనివాసాచారి, వెంపటి వెంకటేశ్వర్లు, ఎం శివరాం, తోలెం కోటేశ్వరరావు, లక్పతి, ఉపేందర్, రాములు, బాబురావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.




## పెనుబల్లి గ్రామపంచాయతీలో పర్యటించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** బిజెపి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మండలంలోని పెనుబల్లి గ్రామపంచాయతీ నీ సోమవారం సందర్శించి, ప్రజల సమస్యలను గడపగడప తిరిగి స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన అనేక కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు మాత్రమే ఇచ్చి మోసం చేసారని ఆరోపించారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, పెనుబల్లి గ్రామంలో పూరి గుడిష లో దేరాలతో కష్టాలు పడుతున్న పేదలకు ఇచ్చిన పట్టాలు కేవలం పేరుకే తప్ప, వాస్తవంలో ఏ ఉపయోగమూ లేకుండా అయిపోయింది. "అప్పడ తుంగలో తొక్కడానికి మాత్రమే పనికొచ్చేలా" ఉన్నాయని ఆయన విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసి, నిర్మాణం జరిగేలా చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని లేకపోతే బీజేపీ ఎంతటికైనా ప్రజల కోసం పోరాటానికి సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ తిమ్మిరి నరేందర్ బాబు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొనగంటి రాజు, బిజెపి సీనియర్ నాయకులు బడే రమేష్, చుంచుపల్లి మండల మహిళ అధ్యక్షురాలు జిల్లా స్వప్న, చుంచుపల్లి మండల మహిళ ఉపాధ్యక్షురాలు భూలక్ష్మి, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శులు బుర్ర సతీష్ కుమార్ , రతన్ లాల్ పాసి, మండల సెక్రెటరీ గంటా శ్రీను, చుంచుపల్లి మండల యువమోర్చా అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్ కోల హరీష్ , పెనుబల్లి గ్రామస్తులు వెంకటేశ్వర్లు, గోపాల్ , రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## భీమునిగుండం కట్టను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దాలి



**-టిఆర్ఎస్, టిజెఎస్ నాయకులు**

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–కాకతీయుల కాలం నాటి సుప్రసిద్ధం నీటి వనరైన తుమ్మలచెరువు కింద గల భీముని గుండం ద్వారా కుందారం కాలువ కింద గల ఆయకట్టు సుమారు 1250 ఎకరములకు నీటిని పంపించే భీముని గుండం కట్టని బలిష్టంగా తయారుచేసి ఆ కట్టని మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దాలని మాజీ సర్పంచ్ మద్ది మల్లారెడ్డి, టీజేఎస్ నాయకులు పగడాల కర్ణాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. భీమునిగుండంలో మండుటెండలో వేసవికాలంలో కూడా నీళ్లు ఉండి జంతువులకు పశు పక్షాయులకు దప్పిక తీరుస్తూ, భీముని గుండం దగ్గరికి వచ్చిన పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండటం వలన ఈ గుండంను మినీ ట్యాంక్ బండ్ చేయాలని, అలాగే తుమ్మలచెరువు తూములు తీసినప్పుడు భీముని గుండం కట్ట బలహీనంగా ఉండటం వలన గుండం కట్ట ఎప్పుడు తెగుద్దని ఆయకట్టు రైతులు భయాందోళనకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ గుండం కట్టను బలిష్టంగా తయారుచేసి పర్యాటకుల కొరకు మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిమల్లారెడ్డి టీజేఎస్ జిల్లా నాయకులు పగడాల కర్ణాకర్ రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్ రెడ్డి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తెల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమ, అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నా

**-ప్రతిపల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిద్దాం**
**-గ్రామగ్రామానికి పక్కాగా పక్కా రహదారుల నిర్మాణం జరుగుతుంది**
**-గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడితేనే అభివృద్ధి సాధ్యం**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**రూ.4.29 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే**



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజలకు కావాల్సిన వైద్యం, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం, కోరుకొండ, లోతువాగు, ప్రశాంతి నగర్, శేషగిరినగర్, తెలగారమవరం పంచాయతీల పరిధిలోని పలుగ్రామాల్లో రూ.4.29 కోట్ల ఎస్‌సిపి, ఎన్ఆర్ఈజిఎస్ పథకాల్లో మంజూరైన నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సావాల సభల్లో కూనంనేని మాట్లాడారు. పల్లె రహదారులు, గ్రామాల అనుసంధాన రహదారులు, ప్రధాన రహదారుల నిర్మాణంపై ప్రత్యేకదృష్టి సారించి దశలవారీగా నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. రహదారుల సౌకర్యం మెరుగు పడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, ప్రతి గ్రామం, పంచాయతి కేంద్రాలలో హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతి కార్యాలయాలు, కమ్యూనిస్టుయి హాళ్లు, ప్రభుత్వ సేవాకేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, అభివృద్ధి నిధులు రాబట్టేందుకు ఏ అవకాశం వచ్చినా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరుగుతోందన్నారు. శంకుస్థాపనలు జరిగిన పనులు నాణ్యతా ప్రమాణాలతో పదికాలాలపాటు ప్రజలకు ఉపయోగపడేలా నిర్మాణాలు జరగాలని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, పనులను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలుసైతం పనులపై ద్రుష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నునవత్ గోవిందు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, వీరబాబు, హన్మంతరావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, కాంగ్రెస్ పూణెం శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, అమ్మ సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర రెసిడెన్షియల్ కళాశాలలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎన్‌సీసీ




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిట్టగూడెంలో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో, తెలంగాణ 11వ ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) ఖమ్మం బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లతో పాటు అధికారులు మొత్తం 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విద్యార్థులు, అధికారులు సమాజ సేవలో భాగమై రక్తదానం చేయడం విశేషం. రక్తదానం మహాదానం %–% ఒక చుక్క రక్తం ప్రాణాలకు రక్షణ అన్న భావనతో యువ క్యాడెట్లు ముందుకు రావడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థులు మాత్రమే కాకుండా అధికారులు కూడా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. శివకుమార్, ఎన్‌సీసీ క్యాంపు పరిపాలనాధికారి నవీన్ యాదవ్, క్యాంపు అధికారి సంజయ్, అశ్వాపురం వైద్య సిబ్బంది, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపిక

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థులు గణేష్, భీమరాజ్, జిల్లా స్థాయిలో కబడ్డీ ఆటలు ఆడి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య,వార్డెన్ రవీందర్ హర్షించదగ్గ విషయమన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన మర్కోడు ఆశ్రమ పాఠశాల ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపికతో విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు ఇరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఉత్తమ ర్యాంకులు సాధించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వరావుపేట లోని వ్యవసాయ కళాశాల 2021 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు, జులైలో భారతీయ వ్యవసాయ పరిశోదన మండలి (ఐసిఎఆర్) నిర్వహించిన అఖిల భారత ప్రవేశ పరీక్ష (ఎఐఈఈ) (పీజీ)–2025 పలు విభాగాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించారు. దాదాపు 50 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్ష రాయగా, అధిక శాతం విద్యార్థిని విద్యార్థులు వివిధ విభాగాల్లో మంచి ప్రతిభను కనుబరిచారు. అందులో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వారి వివరాల పట్టిక, కళాశాలలోని ఐసిఎఆర్–జేఎఫ్ఆర్ శిక్షణ బృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ అతిథి ప్రసంగాలు, పూర్వ విద్యార్తులతో చర్చ గోష్టి ఈ పరీక్ష తయారీలో ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. కళాశాలలో తాము నేర్చుకున్న పాఠ్యాంశాలు, క్షేత్ర స్థాయిలో పంటలు పండించినపుడు,వారు నేర్చుకున్న విషయాలు పరీక్ష తయారీకి ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థులు ఉన్నత స్థాయి ప్రవేశ పరీక్షలు, ఇతర ప్రభత్వ ప్రవేశ పరీక్షల తయారీకి అన్నీ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. కృషి, పట్టుదల, చిత్తశుద్ధి ఉండి ప్రణాళిక బద్ధమైన కార్యాచరణను పాఠిస్తే ప్రతి విద్యార్థి వారు అనుకున్న లక్ష్యాన్ని సాదిస్తారని ఆయన పేర్కొన్నారు. ర్యాంకులు సాదించిన విద్యార్థిని విద్యార్థులు కళాశాలలోని ఇతర సంవత్సర విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలిచారు అని కొనియాడారు. ఉత్తమ ర్యాంకులు సాదించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్, బోధన సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మహిళా సాధికారిత కోసం పోరాడుతున్న మహిళా కాంగ్రెస్

**- కొత్వాల, దేవి ప్రసన్న**
**-పాల్వంచలో ఘనంగా మహిళా కాంగ్రెస్ 41వ వ్యవస్థాపక దినోత్సవం**



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** మహిళా సాధికారిత, సామాజిక న్యాయం కోసం మహిళా కాంగ్రెస్ అహర్నిశలూ పోరాడుతున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్నలు పేర్కొన్నారు. పాల్వంచ మండల పరిధి బసవతారకకాలనీ పంచాయితీ లోని సీతానగర్ కాలనీలో సోమవారం మహిళా కాంగ్రెస్ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా లోని అన్నీ మండలాలకు చెందిన మహిళా కార్యకర్తలు కార్యక్రమంలో హాజరయ్యారు. స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తోట దేవి ప్రసన్న అధ్యక్షతన జరిగిన సభలో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళభ్యున్నతికి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మహిళా ఉచిత రవాణా సౌకర్యం, 200యూనిట్ల లోపు ఉచిత కరెంట్, రూ 500 లకు వంట గ్యాస్ పంపిణీ వంటి పథకాలు చేపట్టారన్నారు. మహిళలు అన్నీ రంగాల్లో రాణించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థులు గెలిచేలా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, పాల్వంచ, సుజాతనగర్ మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాగేశ్వరరావు, బాలా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పొదిల జ్యోతి, పందాల సరిత, బత్తుల చంచమ్మ, బర్ల నాగమణి, గుగులోత్ కమలాబాయ్, బూరుగుపల్లి పద్మశ్రీ, సౌజన్య, సుగుణ, పార్వతి, శిరీష, కృష్ణవేణి, ప్రియాంక, కళ్యాణి, రాణి, హైమావతి, భవానీ, జయసుధ, సత్యవతి, చెల్లా వెంకన్న, రౌతు రామారావులి తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయ ఎదుట రైతుల మధ్య వాగ్వాదం

**-క్యూలైన్ పాటించకుండా రైతులు వెళ్లడంతో నెలకొన్న గందరగోళం**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు ప్రాథమిక సహకార పరపతి సంఘం(సొసైటీ)కార్యాలయం ఎదుట సోమవారం రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఉదయం నుంచే రైతులు యూరియా కొరకు కార్యాలయం ముందు బారులు తీరి ఉండడంతో కొందరు రైతులు క్యూలైన్ పాటించకుండా ముందుకు వెళ్లడంతో గందరగోళం నెలకొని రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. క్యూ లైన్ లో ఉన్న రైతులకు సోసైటీ కార్యాలయ అధికారులు టోకెన్లు జారీ చేస్తున్న సమయంలో కొందరు రైతులు ముందుకు దూసుకు వెళ్లేందుకు ప్రయత్నించారని, ఉదయం నుంచి లైన్ లో నిల్చున్న తమను నెట్టి వెళ్లడంతో తోపులాట జరిగిందని రైతులు వాపోయారు. పోలీసులు కార్యాలయం వద్దకు వెళ్లి క్యూలైన్లో వెళ్లి కూపన్ లు తీసుకోవాలని సూచించడంతో వాగ్వాదం సద్దుమణిగింది. రైతులకు సమృద్ధిగా యూరియా అందకపోవడంతో సొసైటీ కార్యాలయం ఎదుట తరచూ గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రభుత్వం రైతాంగానికి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే సమస్యల పరిష్కారానికి కృషి..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-హైవే నిర్మాణ పనులను రైతులు అడ్డుకోవద్దు**

**-గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సత్తుపల్లి ఎమ్మెల్యేతో కలిసి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



గ్రీన్ ఫీల్డ్ హైవే కు సంబంధించిన రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే భూ సేకరణ సమస్యలపై సంబంధిత వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే సూచనల మేరకు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హై వే కు సంబంధించి రైతుల సమస్యలను నోట్ చేసుకోవడం జరిగిందని, జిల్లా స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు.గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు డిమాండ్ ను జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తానని, హైవే వద్ద ఉన్న డ్రెయిన్స్ సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.భూ సేకరణ సంబంధించి రేట్ ను తన పరిధి మేరకు ఆర్బిట్రేషన్ లో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు అన్యాయం చేయాలని ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, జాతీయ రహదారి రావడం వల్ల మన భూముల విలువ పెరుగుతుందని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను ధర్నాలతో అడ్డుకోవద్దని కలెక్టర్ కోరారు.



రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిబంధనల మేరకు న్యాయం చేసేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. లిసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న 40 కి.మీ. కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే కు తప్పనిసరిగా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని






అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు ఉండాలని, లేని పక్షంలో రైతులకు చాలా ఇబ్బందులు వస్తాయని, వరదల సమయంలో నీరు పొలాలకు వెళ్లడం వల్ల ఆర్థికంగా కూడా రైతులు నష్టపోతారని, వీరికి తగిన న్యాయం చేయాలని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద సర్వీస్ రోడ్డు వేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా చేయాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో రోడ్ల విధ్వంసం జరిగిందని అక్కడ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ వల్ల రైతులకు వ్యవసాయం చేయడం సాధ్యం కావడం లేదని, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని అన్నారు. హైవే నిర్మాణ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సర్వీస్ రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హై వే పి.డి. దివ్య, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సైన్స్ సెమినార్ లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన త్రివేణి విద్యార్థి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం బెంగళూరు వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ 2025 లో త్రివేణి విద్యార్థి కే.వనిషారెడ్డి డిస్ట్రిక్ట్ సాయి లో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయింది. ఖమ్మం పట్టణంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం పొందిన వనిషారెడ్డిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ మండల్ విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ గారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామారావు, జీవశాస్త్ర జిల్లా రిసోర్స్ పర్సన్ టి మాధవరావు మరియు హాజరైన ఉపాధ్యాయులు మొదలగువారు అభినందించారుత్రివేణి విద్యాసంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు చదువులోనే కాక జిల్లా, రాష్ట్ర ,జాతీయ, మరియు అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో మరియు సైన్స్ కి సంబంధించిన కాంపిటీషన్స్ లో ప్రతిభ చాటుతున్నారని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు సి ఆర్ ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....







**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని, ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని, తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# దేవకి వాసుదేవరావుకు శుభాకాంక్షలు..

**- బాధ్యతల స్వీకరణ సందర్భంగా**

**-శుభాకాంక్షలు తెలిపిన పొన్నం ఉపేందర్ నాయుడు**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణరాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వివిధ శాఖలను పలువురుకి కేటాయించడం జరిగిన విషయం తెలిసినదే. ఖమ్మంజిల్లాలో దేవకి వాసుదేవరావు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాల యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారిగా నియమించిన సందర్భంగా నేడు బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి







కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కౌన్సిల్ మెంబర్, భారతీయ జనతా పార్టీ కూసుమంచి మండల ఉపాధ్యక్షుడు పొన్నం ఉపేందర్ నాయుడు సోమవారం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భారతీయ జనతా పార్టీని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బలోపేతం చేసేందుకు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న దేవకి వాసుదేవరావును కోరారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 16 సెప్టెంబర్ 2025

# హాస్టల్ పిల్లలపై విలనిజమా...

## -హాస్టల్ సిబ్బందిపై తహసీల్దార్ ఆగ్రహం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

నువ్వేమైనా బ్రూస్ లీ వా.. జాకీచాన్ వా..విద్యార్థులను కొట్టి విద్యార్థులపై విలనిజం చూపిస్తున్నావా అంటూ తహసీల్దార్ నారా యణ మూర్తి హాస్టల్ కుక్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. హాస్టల్ విద్యార్థులను హాస్టల్ వంట మనిషి దారుణంగా కొట్టిన విషయం తెలుసుకున్న పెనుబల్లి తహసీల్దార్ నారాయణ మూర్తి సోమవారం విచారణ చేపట్టారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ ఎస్సి హాస్టల్ లో ఉంటున్న పిల్లలలు అడుకుటుంన్నారన్న నెపంతో వంట మనిషి రమేష్ గదిలోకి తీసుకెల్లి దారుణంగా కొట్టాడని పిల్లలు తల్లిదండ్రులకు తెలిపారు. వారు వచ్చి అడగడంతో నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడంతో తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ నారాయణ మూర్తి విచారించారు. హాస్టల్ కి వెళ్లి వార్డన్ ను, కుక్ లను విచారించి వివరణ కోరారు. పిల్లలను కొట్టె అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. మరో సారి ఇలా జరిగితే పై అధికారులకు రిపోర్ట్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించా రు. విద్యార్థుల పట్ల సహనంతో వ్యవహారించాలని సూచించారు. ఈ ఘటనపై విచారణ జరిపి వంట మనిషిపై చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ ని ఆదేశించారు. తహసీల్దార్ నారాయణ మూర్తికి వార్డన్ వెంకటేశ్వరావు వివరణ ఇచ్చి మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి...

## -సంఘం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్




**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు గాదే వరుణ్ కుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ...పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని,కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ,ప్రతి తరగతికి ఉపాధ్యాయులను నియమించాలని, పాఠశాలల్లో స్కావెంజర్స్ ను నియమించాలని,పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.కుల,మత,ప్రాంత భేదాలు లేకుండా విద్యార్థులంతా సోదర,సోదరీ భావంతో మెలిగేందుకు ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు.ఈనెల 18,19 తేదీల్లో నేలకొండపల్లి మండల కేంద్రంగా జరిగే డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులు,మేధావులు,ఉపాధ్యాయులను కోరారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మాజీ కార్యదర్శి కొమ్ము శ్రీను,జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్,విష్ణు, అనిల్,ఎస్కె .ఖాజా,నవదీప్,ఖాసిం,ప్రవీణ్,లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో పోరాడాలి

## -17న ఖమ్మంలో జరుగు సభను జయప్రదం చేయండి.

## -సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**వైరా సూర్య ఆర్సి:-**

ఆనాడు తెలంగాణ ప్రాంతంలో నిజాం సర్కార్ నియంతృత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కొరకు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో చారిత్రాత్మక పోరాటం జరిగిందని, ఆ పోరాట స్ఫూర్తితో నేడు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ ప్రజలను విభజిస్తూ పరిపాలిస్తున్న పాలకులపై పోరాడాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం వైరా మండల కమిటీ, శాఖ కార్యదర్శుల సమావేశం వైరా బోడపూడి భవనంలో పార్టీ మండల నాయకులు బాజోజి రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని, విభజించు పాలించు సిద్ధాంతం అమలు చేస్తూ ప్రజలను విభజించి చీల్చి రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా ఈనెల 17వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో భారీ సభ జరుగుతుందని, పార్టీ శ్రేణులు, వామపక్ష, ప్రజాస్వామ్యక వాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ముగింపు సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం అఖిల భారత కార్యదర్శి ఎం.ఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితర నాయకులు పాల్గొంటారని తెలిపారు. రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, వెంటనే అధికారులు ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్న స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో అధ్యయనం చేసి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, కిలారు శ్రీనివాసరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, మేడా షరాబంది, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, వేంపటి రాజా, కారుమంచి జయరాజు, నర్వనేని చిన్న సత్యనారాయణ, షేక్ ఖాసిం, రామాల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని లకు ఆరోగ్య విద్యా అవగాహన

## - కేజిబివి హాస్టల్లో వైద్య శిబిరం ఏర్పాటు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

లంకసాగర్ పిహెచ్సి వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పిహెచ్సి లంకసాగర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎఎఎం లింగగూడెం పరిధిలోని కెజిబివి ఉప్పలచలక హాస్టల్ లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థులందరికీ ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించి, సమయానుకూల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్ సెక్షన్, కిచెన్ రూమ్‌లను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రత పాటించి శుభ్రమైన ఆహారం అందించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి మందులు అందించారు. సాధారణ జలుబు, దగ్గు కేసులకు ఔషధాలు పంపిణీ చేశారు. డాక్టర్ కిరణ్‌కుమార్ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా వంటి జ్వరాలు వచ్చే అవకాశముందని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, హాస్టల్‌లో ఆటల సమయంలో గాజు ముక్కలు లేదా పెంకులతో గాయాలు అయిన వెంటనే టిటి ఇంజెక్షన్ చేయించుకోవాలని సూచించి, ఇద్దరు బాలికలకు టిటి ఇంజెక్షన్లు వేశారు. వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నిల్వ నీటిలో దోమల లార్వాలు ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడు తూ డెంగ్యూ దోమలు ముఖ్యంగా మన ఇళ్ల, వసతి గృహాల పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే పెరుగుతాయని అందువల్ల నీరు నిల్వ కాకుండా ఉండేలా 'డ్రై డే' పాటించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బి. నాగేశ్వరరావు, ఎంఎల్హెచ్పి లు కవిత, అశోక్, ఆరోగ్య కార్యకర్త కల్పన, హాస్టల్ ఎస్ఓ వెంకటరమణ, హాస్టల్ సిబ్బంది ఎఎన్ఎం సునీతా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్ భారత నిర్మాణానికి ఇంజనీర్లే ఆధారం

## -ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం వేడుకలు




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో సెప్టెంబర్ 15న ఇంజనీర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రత్న, విఖ్యాత ఇంజనీరు మొక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా జరిపారు.కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఇంజనీర్లు దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తారు. మహానీయుడు మొక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జీవితం ప్రతి విద్యార్థికి మార్గదర్శకం కావాలని, ఆయన చూపిన క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం, నిబద్ధత ప్రతి ఇంజనీరుకు ఆదర్శం కావాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంజనీరింగ్ అనేది కేవలం చదువు మాత్రమే కాదు, సమాజ అభివృద్ధికి ఉపయోగపడే శక్తి, మహానీయుడు విశ్వేశ్వరయ్య చూపిన దారిలో నడుస్తూ, ప్రతి విద్యార్థి నూతన ఆలోచనలతో, సాంకేతిక పరిజ్ఞానంతో దేశానికి సేవ చేయాలని, క్రమశిక్షణ, సృజనాత్మకత, పట్టుదలతో ముందుకు సాగితే మాత్రమే నిజమైన ఇంజనీరు అవుతారని తెలిపారు.అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతలను కూడా స్వీకరించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఐడియా ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించారు, ఈ పోటీలో ప్రతిభ దాటిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నైజాం నవాబును గద్దె దించిన చరిత్ర కమ్యూనిస్టులది

## – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

భూమికోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచానికి ఆదర్శం అని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. రైతాంగ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో కొరసా జోగయ్య పెంటమ్మ గార్ల స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి వారి చిత్రపటాలకు పూలమాలు లేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ముద్దమయుద్ధం లాంటి ఎందరో మహనీయులు ఆనాటి నైజామును గద్య దించటానికి సాగించిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటం తెలంగాణలో సామాన్య ప్రజలను సైతం సైదులుగా చేసి బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజల చేత బంధువులు పట్టించిన వీర తెలంగాణ విప్లవ విరోచత పోరాటం వలన నైజాం నవాబును గద్దె దింపి 4500 మంది కమ్యూనిస్టుల రక్తతర్పడంతో పది లక్షల ఎకరాల భూమిని చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని శాఖల ఐలమ్మ దొడ్డి కొమరయ్య బందగి లాంటి సామాన్య ప్రజలను సైతం అసమానులుగా మార్చి సాగించిన విరోచత పోరాటం ఎన్నటికీ మరువజాలదని అట్టి పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకు వరుసుకోచో సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . అదేవిధంగా బిజెపి ఆర్ఎస్ఎస్ మతఛాంద వాదులు సాయుధ పోరాటాన్ని కులమతాల పోరాటంగా



చిత్రీకరించి తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల అవసరం మరింత ఎక్కువగా ఏర్పడిందని ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల యొక్క గొప్పతనం నీ తరానికి అర్థమవుతుందని రానున్న కాలంలో కమ్యూనిస్టులకు ప్రజలు భ్రమరాదం పడతారని అతి తొందరలోనే జరుగుతుందని సాయుధ పోరాటంలో పాల్గొనే జైలు పాలైన కొరసా జోగయ్య పెంటమల జీవితాలు ఎన్నటికీ ఆదర్శప్రాయం అని వారు కొనియాడారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు పోటు కళావతి దండు ఆదినారాయణ ఫోటో పూర్ణ చంద్ర రావు సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్కే రంజాన్ బి సిపిఐ మండల కమిటీ సభ్యులు కొనసా వెంకటమ్మ టౌన్ కమిటీ సభ్యులు ఎర్ర జల రాజశేఖర్ కోలేటి వెంకటేశ్వర్లు మోహన్ మాధవి చెరుకుపల్లి శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య తాటి రాజు యువజన సమాఖ్య కన్వీనర్ ఎస్ కే హమీద్ లక్ష్మమ్మ రమణ రాజు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పెంచకపోతే సర్కార్ పై తాడోపేడో తెలుసుకుంటాం

## -వృద్ధులు, వికలాంతులు వికలాంగులకు పెన్షన్లు పెంచాలని డిమాండ్.

## - ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వింత పత్రం

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు పెంచకపోతే తెలంగాణ సర్కార్ తో తాడో పేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్, వీ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో సోమవారంస్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా చేసి తాసిల్దార్ రాంబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకుల మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వృద్ధులకు వికలా ంగులకు వితంతువులకు పెన్షన్లు పెంచకుండా తెలంగాణ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఇంకా పాత పెన్షన్ ని అమలు చేస్తుందని ఇకనైనా ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాశపు ఏనుక మాదిగ కనకపుడి శ్రీనివాస్ మాదిగ రాయబారపు దాసు మాదిగ కూరపాటి సురేష్ మాదిగ మేకల రాజా మాదిగ వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ మెసుపోగు ఇర్మియ మాదిగ పల్లె పొగుడు పల్లె పోగు స్వామి తేల్లూరి



రాజరత్నం మాదిగ గుమ్మడి రామారావు ఎస్.కె రంజాన్ విహెచ్పిఎస్ నాయకులు ఎండి యూసుఫ్ దోర్నాల సుజాత ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు ఈ ధర్నాకు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రామ శెట్టి నాగే శ్వరావు జిల్లా కార్యదర్శి చిలివేరులు సాంబశివరావు జిల్లా బిజెపి కార్య వర్గ సభ్యులు కొంచెం కృష్ణారావు జిల్లా కౌన్సిల్ నెంబర్ పాపట్ల రమేష్ టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్ మరస కట్ల స్వర్ణాకర్ బిజెపి నాయ కులు జిల్లా నాయకులు పగిడిపల్లి కాశీ రావు సంఘీభావం తెలిపారు.

# అక్కడే... మరో రోడ్డు ప్రమాదం

## -యూటర్న్ వద్ద బైక్ ని ఢీ కొట్టిన కారు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

డేంజర్ యూ టర్న్ వద్ద మరో ప్రమాదం సోమవారం సంభవించింది. పెనుబల్లిలోని కొత్తగూడెం రోడ్డు లోని మసీద్ కు వెళ్లే రోడ్డు వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సోమవారం బైక్ పై వెళుతున్న యువకుడిని కారు ఢీ కొట్టడంతో కాలు విరిగి నుజ్జు నుజ్జు అయి తలకి గాయాలు అయ్యాయి ఆసుపత్రి పాలయ్యాడు. పెనుబల్లి మండలం సూర్యయ్య బంజర్ గ్రామానికి చెందిన వడ్డెరపు వెంకట కృష్ణ తన బైక్ పై వెళుతుండగా యూ టర్న్ వద్ద బైక్ ని కారు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఢీ కొట్టిన కారు ఆగకుండా వెళ్లి పోయింది. వి ఎం బంజర్ పోలీసులు ఘటన స్థలికి చేరుకొని స్థానికుల సహాయంతో క్షతగాత్రుడిని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ యూ టర్న్ ప్రదేశం లో అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు పోతున్నా నివారణ చర్యలు చేపట్టాలని మొరపెట్టుకున్నా



పట్టించుకునే నాథుడుడే లేడని హైవే ఆదారటి వారు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని ప్రజా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పాము కలకలం



**వైరా రూరల్(సూర్య న్యూస్):- సెప్టెంబర్ 15**

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండల పరిధిలోని జింకలగూడెం ప్రభుత్వ పాఠశాలలో పా ము కలకలం సృష్టించింది. పాఠశాల ఉపాధ్యాయులు బి. పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరో జు లాగానే సోమవారం యధావిధిగా పాఠశాల తరగతి గదిలో విద్యా ర్థులకు పాఠాలు బోధించిన అనంతరం విద్యార్థులు ఆటలాడుకునే సమయంలో విద్యార్థులు ఆట వస్తువులను తీసుకునేందుకు తరగతి గదిలోకి వెళ్లారు. ఈ క్రమంలో విద్యార్థులు ఆట వస్తువులను తీసుకుంటుండగా ఆట వస్తువుల పక్కన విషపూరితమైన పాము ఉండడాన్ని గమనించిన విద్యార్థులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై కేకలు వేసుకుంటూ బయటికి పరుగులు తీశారు. విద్యార్థుల కేకలు విన్న గ్రామస్తులు పాఠశాల దగ్గరకు వెళ్లి తరగతి గదిలో ఉన్న పామును చంపి బయటవేశారు. పాఠశాల ఆవరణ చుట్టూ బయట ప్రక్క చెట్లు పొదలు గడ్డితో కూడుకొని అపరిశుభ్రంగా ఉండటం,గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పాములు చేరి ఉంటాయని పాఠశాల ఉపాధ్యాయులు పుల్లారావు పేర్కొన్నారు. త్వరలో కూలీలతో పాఠశాల చుట్టూ పరిసరాలను శుభ్రం చేయిస్తామని చెప్పారు.

# వైరా తాసీల్దార్ కార్యాలయం ముట్టడి



**వైరా సూర్య ఆర్సి:-**

తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతఎన్నికల సమయంలో వికలాంగులకు చేయూత పెన్షన్ దారుల సమాజానికి ఇచ్చి న హామీని అమలు చేయ ని రేవంత్ రెడ్డి రాజీనా మా చేసి ఇంటికెళ్లాలని డిమాండ్ చేశారు ధర్నా ముట్టడికార్యక్రమంలో కారుమంచి వెంకన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీ చేయూత పెన్షన్ దారుల 2000 రూపాయల పెన్షన్ 4000కు పెంచాలి వికలాంగుల 4000. పెన్షన్ 6000 పెంచాలి. ఈరోజు వరకు కూడా రేవంత్ రెడ్డి మాట్లాడిన మాట నువ్వు నిలబెట్టుకోకుండా తప్పించుకోని తిరగడం కరెక్ట్ కాదని అమలు చేయకపోతే వికలాంగులు మరియు చేయూత పెంచినదారుల చేతుల్లో మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు కార్యక్రమంలో ఎక్కిరాల సుజాత అంజలి ఆదినారాయణ ఇండ్ల వెంకటినల్లగట్ల నాగేశ్వరరావు కోట కోటేశ్వరరావు మాగంటి బాబు అయినాల కనక రత్నం వికలాంగులు చేయూతపెన్షన్ దారుల సంఘాలు నాయకులు కార్యకర్త అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు గారికి వినత పత్రం అందజేయడం జరిగింది.

# బిఎల్ వో ల తో తహసీల్దార్ సమావేశం




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల తహసీల్దార్ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో భూత్ లెవల్ ఆఫీసర్, బూత్ లెవల్ ఏజంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఎల్ఓ లకు తహసీల్దార్ పలు సూచనలు చేశారు. ఓటు నమోదులో పారదర్శకంగా వ్యవహారించాలని సూచించారు. వయసు లో మార్పులు కాకుండా ఇంటి పేరు పేరులో అక్షర దోషాలను సరిచేయాలని బూత్ వారీగా ఓటు బిఎల్ఓ, బిఎల్ఏ ల విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్షన్ అధికారి డిటి సయ్యద్ ఇమ్రాన్, పెనుబల్లి డిటి పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న కొణిజర్ల పోలీసులపై చర్యలేవి?

-రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసనలు ఉధృతం చేస్తాం

-ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్.కె దస్తగీర్



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అనుబంధం టియుడబ్ల్యుజే (హెచ్ -143) రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సోమవారం ఎస్పీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సమావేశమైన ప్రెస్ క్లబ్ కార్యవర్గం పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న పోలీస్ చర్యలను తీవ్రంగా ఖండించింది. ఈ సమావేశంలో ప్రజాప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్కే దస్తగీర్ మాట్లాడుతూ ఇటీవల వార్త కవరేజ్ కోసం కొణిజర్ల గ్రామానికి వెళ్లిన టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో వెన్న సాంబశివరావు పై నిరంకుశంగా పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ప్రవర్తించి తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయడానికి వెనకాడబోవని హెచ్చరించారు. టీయూడబ్ల్యుజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్ణయం మేరకు త్వరలో మా కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రెస్ క్లబ్ వైస్ చైర్మన్ మేకల ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి బజ్జూరు శ్రీనివాసరావు, కోశాధికారి బొబ్బిలి రాకేష్, ప్రచార కార్యదర్శి ఎం.డి. సాలార్, క్లబ్ ప్రధాన సభ్యులు ఎస్కె కాసిం, గోళ్ళ వెంకటేశ్వర్లు, పండూరి కిరణ్, ముక్తేశ్వరరావు, నడ్డి సాయి, నాగేంద్ర, మెడికల్ శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీ కుమారుడికి నామకరణం చేసిన కేటీఆర్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

అన్నపురెడ్డిపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు భారత లావణ్య రాంబాబుల కుమారుడికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ (మాజీ మంత్రి) కల్వకుంట్ల తారకరామారావు నామకరణం చేశారు. మాజీ జడ్పిటిసి దంపతులు సోమవారం హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తన కుమారుడికి నామకరణం చేయాలని కోరారు. కేటీఆర్ చిన్నారికి ఏ అక్షరంతో పేరు పెట్టాలని అడగగా, చిన్నారి జన్మ నక్షత్రం ప్రకారం సు అక్షరం పెట్టాలని బ్రాహ్మణులు సూచించారన్నారు. కేటీఆర్ కుమారుడు హిమాన్షు పేరు గుర్తు చేసుకుంటూ సు అక్షరం తో సూర్యాంశ్ అనే పేరు పెట్టారు. తన అభిమాన నాయకుడి కుమారుడు పేరు మాదిరిగా చిన్నారికి పేరు పెట్టడంతో జడ్పిటిసి దంపతులు ఆనందం అవధులు



లేకుండా పోయాయి. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన దంపతులకు జడ్పిటిసి హోదా కల్పించి తన కుమారుడికి నామకరణం చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఈ మధుర క్షణాన్ని ఎప్పటికీ మర్చిపోమన్నారు. కుమారుడి కి నామకరణం చేసిన కేటీఆర్ కు వారు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట మాజీ జడ్పిటిసి దంపతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఆపదలో ఉన్న స్నేహితురాలికి ఆపన్న హస్తం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

కష్టాల్లో ఉన్న తమ స్నేహితురాలికి ఆపన్న హస్తం అందించి స్నేహానికి ఉన్న అర్థాన్ని చాటి చెప్పారు జిల్లా పరిషత్ హై స్కూల్ వీఎం బంజర్ 2008 బ్యాచ్ మిత్రులు. 2008 సంవత్సరం బ్యాచ్ కి చెందిన కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన వరిగడ్డ అశ్విని గీత అనే తమ స్నేహితురాలు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది. తమ స్నేహితురాలు ఇబ్బందులను తెలుసుకున్న తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచి స్నేహమంటే ఇదేరా అని చాటి చెప్పి ఆదర్శంగా నిలిచారు. తమ స్నేహితురాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మరకాల చంటి, చింత రమేష్, జొన్నలగడ్డ మోహన్ రావు, సింగిసాల వెంకటేశ్వరరావు, కనతాల రవీందర్, రాచూరి చెన్నారావు లు రూ.10,500 నగదుని అశ్విని గీతకు అందజేసి అండగా మేమున్నామని మనోధైర్యాన్ని కల్పించారు.

## మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు ఇచ్చి ఆదుకోండి సారూ

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 15 :**



గత నాలుగు నెలల నుంచి మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు లేక నానా అవస్థలు ఎదురైన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 15వ తారీకు లోపు మూడు నెలల వేతనాలు ఇస్తామని చేతులెత్తేసిన కంపెనీ వారు ప్రభుత్వ అధికారులు మాకు గ్రాంట్ వస్తేనే మీ వేతనాలు ఇస్తామని మొండి పట్టు తోటి ఉన్న కంపెనీ యాజమాన్యం కనీసం పిల్లలకి ఫీజులు కట్టే స్తోమత లేక హాల్ టికెట్ ఇవ్వకుండా పిల్లల్ని ఇంటి దగ్గరే ఉంచవలసి వస్తుందని కనీస వేతనం రూ 25000 ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు పర్సంటేజీలు తీసుకొని మిషన్ భగీరథ కార్మికుల పొట్ట గొడుతున్నారని వేతనాలు ఇవ్వక పోగా ప్రతిరోజు డ్యూటీ చేపిస్తున్న ఎల్ అండ్ టి కంపెనీ యాజమాన్యం ఉద్యోగ భద్రత లేకుండా డ్యూటీ చేయవలసి వస్తుంది పోయిన సారి ధర్నాలో ఒప్పుకొని మాట తొలగిసిన యాజమాన్యం ప్రభుత్వ అధికారులు 10 సంవత్సరాల నుంచి బోనస్ ఇవ్వట్లేదు ఎస్ఎస్ఆర్ రేట్లు ప్రకారం వేతనాలు ఇప్పించగలరని వారు తెలిపారు.

# అంగన్వాడీలకు శిక్షణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల పరిధిలోని ఎర్రగుంట రైతు వేది కలో చంద్రుగొండ ప్రా జెక్టు పరిధిలోని అంగ న్వాడిలకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డి సలోమి ఆధ్వర్యంలో సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు పోషన్ భీ, పడయి భీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీ వరకు మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా ప్రాముఖ్యత, సిలబస్ అనుగుణంగా టీచర్ లెర్నింగ్ మెటీరియల్ తయారీ, బాల్యంలోనే పిల్లల అంగవైకల్యం గుర్తించడంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోషణ భీ, పడాయి భీ కార్యక్రమం అంగన్వాడి కేంద్రాలను పోషకాహార కేంద్రాలుగా మాత్రమే కాకుండా విద్యను అందించే కేంద్రాలుగా మార్చడం, బాల్యంలోనే మాతృభాషలో నాణ్యత గల స్కూలు బోధన అందించడమే లక్ష్యం తో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అంగన్వాడీలు శిక్షణ పొంది పిల్లలకు నాణ్యత కూడిన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జి అరుణ, ఎం మహాలక్ష్మి, డి శకుంతల, ఎం లక్ష్మి, సుజాత, రాణి, నాగమణి, అంగన్వడి టీచర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## మరణించిన పంచాయతీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

– రూ 10వేలు అందించిన పంచాయతీ ప్రత్యేక అధికారి,ఎంపీడీఓ రవి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



జూలూరుపాడు గ్రామ పంచాయతీలో ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తూ అనారోగ్యంతో మరణించిన కంచపోగు వెంకటి కుటుంబాన్ని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, జూలూరుపాడు ఎంపిడిఓ తాళ్లూరి రవి సోమవారం పరామర్శించారు. కార్మికుడి కుటుంబానికి గ్రామ పంచాయతీ ద్వారా రూ 10వేలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామపంచాయతీ పరిధిలో ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యం పాలై మరణించిన కంచపోగు వెంకటి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ప్రభుత్వం కార్మికుని కుటుంబాన్ని ఆదుకుంటుందని ఎంపీడీఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసి రామ్,జూలూరుపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులపాటు అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు

– సిడిపిఓ యెన్ దయామణి.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి రైతు వేదిక నందు మండలంలోని అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బి పై మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడి టీచర్లు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా ఆమె కోరారు.

# దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్

## చేస్తూ సోమవారం తిరుమలయపాలెం మండల కేంద్రంలో ని మండల పరిషత్ కార్యాలయం ముందు దివ్యాంగులు ధర్నా

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ని మండల పరిషత్ కార్యాలయం ముందు దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో దివ్యాంగులు నినాదాలు చేస్తూ పెన్షన్ పెంపు కోసం అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించి,దివ్యాంగులకు పెన్షన్‌ను వాగ్దానం చేసినట్లే రూ.4000 నుంచి రూ.6000కు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమలాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గోవింద సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు, వితంతువులకు, ఇతర పెన్షన్ దారులకు రూ.2000 నుంచి రూ.4000, వికలాంగులకు రూ.4000 నుంచి రూ.6000 పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 22 నెలలు గడిచినా ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రెండు నెలలుగా పెన్షన్‌ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతుందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పెన్షన్ పెంచకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో



తిరుమలాయపాలెం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శీను సంఘీభావం ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమంలో. వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు అజ్మీర భారతి, మండల మహిళా అధ్యక్షురాలు. షేక్ సైదాబీ,ఏనుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి, బాలయ్య జిల్లాలోని వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చిన వృద్ధులు వితంతువులు,వికలాంగులు, ఒంటరి మహిళలు, పించన్ దారులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాగి వెంకన్న, వంగూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధక్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

## -పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

బౌద్ధక్షేత్రం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ను రూపొందించినట్లు పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ పేర్కొన్నారు.స్థానిక బౌద్ధక్షేత్రం ను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నేపథ్యంలో చరిత్రకారులతో సోమవారం బౌద్ధక్షేత్రం ను సందర్శిం చారు.బౌద్ధక్షేత్రం పరిసర ప్రాంతాలలో చారిత్రక ఆనవాళ్ల కోసం తవ్వకాలు చేపట్టిన ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం చరిత్రకా రులతో ప్రత్యేకంగా చర్చించారు. అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్ష చేశారు.ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ...తెలంగాణ ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో కెల్లా అతిపెద్దదైన బౌద్ధక్షేత్రంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు .అభివృద్ధి కోసం నిదులు కూడ మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే బౌద్ధ క్షేత్రం కు పర్యటకంగా మరింత ప్రాధాన్యత పెరగను న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చరిత్ర కారులు అరవిందు కే శ్రీనివాస్ చారిత్రిక బృందం సభ్యులు వసుమతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ఎనలేని కృషి

## -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

## -ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మహిళా కాంగ్రెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మహిళలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు.మహిళల్ని రాజకీయంగా చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ నాయకత్వం 1952 లోనే కాంగ్రెస్ పార్టీకి మహిళా సెల్ ను ఏర్పాటు చేసిందని అన్నారు.1983 లో ముంబయి ఏఐసీసీ సమావేశంలో దీనికి పూర్తిస్థాయి స్వతంత్ర సమస్త హొదా ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అదే నేడు మహిళా కాంగ్రెస్ సంఘంగా ఏర్పాటు జరిగిందని తెలియజేశారు. ద్వారా మహిళలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీ కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు రాష్ట్రంలో ఏ పథకం అమలు చేయాలన్న



మహిళల పేరు మీదనే అమలు చేయడం మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవ మర్యాదలు ఏంటో తెలుసుకోవచ్చని అన్నారు. మహిళా సెల్ గా ఏర్పడిన మహిళా కాంగ్రెస్ 1984 లో ముంబై లో బెంగుళూరు లో జరిగిన జాతీయ మహాసభలో ఒక ఫ్రాంటల్ ఆర్గనైజేషన్ గా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా,మండల స్థాయిలో విస్తరించిందని తెలిపారు. అందుకే సెప్టెంబర్ 15న మహిళ కాంగ్రెస్ ఫౌండేషన్ డే గా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరంతో మహిళా కాంగ్రెస్ ఏర్పడి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దేవత్ దివ్య, రమా,దామా స్వరూప, బిక్కసాని స్వరూప, ఏలూరి రజని,ఊరుకొండ చంద్రిక,బలుసు లక్ష్మీ, నీలవేణి,భవానీ,నసీమా, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులకు 10,000 అందచేత

## -నిరుపేదల కుటుంబాలకు అండగా మంత్రి పొంగులేటి భరోసా

## -వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నిరుపేదల కుటుంబాలకు అండగా మంత్రి శ్రీనివాసరెడ్డి భరోసా కల్పిస్తున్నారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు.మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు సోమవారం పీ ఎస్ ర్ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం ను అందించారు. మృతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేదల



సంక్షేమం కోసం మంత్రి శ్రీనివాసరెడ్డి అనేక కార్య( కమాలు చేపడుతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, పెంటమళ్ల పుల్లమ్మ,వెంకన్న,కొమ్మినేని శ్రీదేవి,వెంకటరెడ్డి, కొచ్చేర్ల శ్రీనివాసరావు,రాయపూడి నవీన్,కడియాల నరేష్ పాల్గొన్నారు.

# వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

## -పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా షూ సాక్షులు పంపిణీ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం షూ... సాక్షులను అందించారు. అమ్మగూడెం లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు,మాజీ సర్పంచ్ గండు సతీష్, ప్రధానోపాధ్యాయులు టి.వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ట్రస్టు ఆధ్వర్యంలో గత కొన్నేళ్లగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం ను అన్ని రకాలు గా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో మౌళిక సదుపాయాలు కల్పించటంతో పాటు, ట్రస్టు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,నాయకులు కోదలి గోవిందరావు,రాయపూడి నవీన్,ఆరెకట్ల గురవయ్య, నంబూరి రామారావు, బొడ్డు బొందయ్య,వెంకన్న బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల సత్యనారాయణ,మైసా శంకర్,కడియాల నరేష్,వాకా శ్రీనాథ్, వేకినాటి లక్ష్మీ నరసయ్య, ఏడుకొండలు,మోర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నుండి కాంగ్రెస్ లో చేరిక

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం పట్టణం 51వ డివిజన్ లో గత మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి కార్పొరేటర్ గా పోటీ చేసిన సింగారపు చంద్రమౌళి,48 వ డివిజన్ సీనియర్ నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు వంగూరి స్వామి లు సోమవారం కాంగ్రెస్ లో చేరారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ముగ్గురు మంత్రుల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. సింగారపు చంద్రమౌళి, వంగూరి స్వామి లు మాట్లాడుతూ....

పార్టీ విలువలకు కట్టుబడి ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేసేందుకు తమ వంతు కృషి చేస్తామని పార్టీ సిద్ధాంతాలను కొనసాగిస్తానని, ఖమ్మం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘ మాజి అధ్యక్షునిగా, సీనియర్ నాయీ బ్రాహ్మణ సంఘ నాయకునిగా రాజకీయపరంగా తమకు ఎంతో అనుభవం ఉందని ఆ అనుభవాన్ని అనుకరిస్తూ పార్టీ అభివృద్ధికితమ వంతు కృషి చేస్తూ , పార్టీ అభివృద్ధికి అహర్నిశలుకష్టపడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు



యాదవ్,51వ డివిజన్ అధ్యక్షులు జంపాల రామకృష్ణ, మేడారపు హరినాథ్,రాచమల్ల నరసింహారావు,సింగారపు కృష్ణ,రాచమల్ల జాని, మామిడాల కుమారస్వామి, జంపాల జంపన్న, దూదిపాళ్ళ ఉపేందర్, గొల్లపూడి ఉపేందర్, దాసు నాగరాజు,రాచమల్ల హనుమంతరావు ,రామవరపు నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగులకు వృద్ధులు వితంతువులకు పెన్షన్స్ ను వెంటనే పెంచాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల ఇంచార్జ్.టీ.సురేష్**

**-తహశీల్దార్ కార్యాలయం వద్ద బాధితులు నాయకులు ధర్నా**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా పెన్షన్లు వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ తోళ్ల సురేష్ డిమాండ్ చేశారు. పింఛన్లు వెంటనే పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం



నాయకులు మాదాసు వెంకన్న,పొట్టపింజర బాలస్వామి,తోళ్ల వెంకన్న, వడ్లమూడి హనుమంతరావు, గుండెపొంగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మద్దులపల్లి మార్కెట్ త్వరలో అందుబాటులో తీసుకు వస్తాం

**-మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాద్ బాబు.**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

మదులపల్లి మార్కెట్ త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని హరినాథ్ బాబు, తుంబూర్ దయాకర్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో మద్దులపల్లి మార్కెట్ కమిటీ అందుబాటులోకి తీసుకొచ్చారు. మార్కెట్ అభివృద్ధి కోసం సోమవారం నూతన మార్కెట్ లో మీటింగ్ ఖమ్మం మార్కెట్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారితో ఏర్పాటు చేసుకున్నారు. నూతన మార్కెట్ ని ఎలా అభివృద్ధి చేసుకోవాలని సూచనలు తీసుకున్నారు. నూతన మార్కెట్ వసతులు షెడ్లు,కాటా, సిసి రోడ్లు శాంక్షన్ అయినాయి. అన్ని వసతులతో రెడీగా ఉన్నాయి. ఇంకా ఎలాంటి వసతులు కావాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం వారిచే సూచనలు తీసుకున్నారు. ఖమ్మం మార్కెట్ ఛాంబర్స్ దిగుమతులు చేసుకొనె మిర్చి కమిటీ వాళ్లు మాట్లాడుతూ వారికి చిన్న షాపు కావాలని కోరారు, అలాగే బ్యాంక్ సౌకర్యం కావాలని కోరారు, పరిసార ప్రాంతాల్లో గోడౌన్స్ కట్టించి ఇవ్వాలని కమిటీ వారిని కోరారు. ఆల్రెడీ ఇప్పటికే ఉన్న లైసెన్సులు తోటే ఖమ్మం మార్కెట్ లైసెన్సులతోటి మదులపల్లి మార్కెట్ లైసెన్సులు కూడా సేమ్ లైసెన్స్ తోటి వినియోగించాలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి కమిటీ డైరెక్టర్స్, సెక్రెటరీ, ఆఫీసర్స్ మరియు ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ మెంబర్స్ అందరూ పాల్గొన్నారు.

# పాలసీ ప్రీమియం మీద జీ ఎస్ టి రద్దు...నరసింహారావు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న జీ ఎస్ టి రద్దు నిర్ణయం చాల సంతోషం నీ జీవిత భీమా సంస్థ ఫోరం అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం నిర్వహించిన జిల్లా ఫోరం ఎజెంట్ల సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ తేజవత్.నరసింహారావు మాట్లాడుతూ...గ్రామమైన ప్రాంతంలో రైతు వారీగా వున్న వారు జీవిత భీమా పాలసీలు లను కొనుగోలు చేస్తున్నారని అంతే కాకుండా కూలి పని చేసే వారు ప్రీమియం చెల్లిస్తే జీ ఎస్ టి ద్వారా కొంత బారం పడుతుందని అభిప్రాయ పడ్డారు..సౌత్ సెంట్రల్ జోన్ కమిటి పిలుపులో భాగంగా విన్నవిస్తు పలు మార్లు పార్లమెంట్ సభ్యులకు వినతి అందించినట్లు వారు తెలిపారు. వరంగల్ డివిజన్ పరిధిలో లోని ఏజెంట్ల ఉద్దేశించి ఆంధ్ర రాష్ట్రానికి చెందిన మంత్రి వంగా గీత పార్లమెంట్ సభలో మాట్లాడిన విషయం గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం సామాన్యులకు అందుబాటులో వుందనన్నారు. 320 సర్వీస్ లకు జీ ఎస్ టి రద్దు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాధవరావు,, మంత్రులు సి కే రామ్మోహన్ రావు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ రవాణా సౌకర్యం అభివృద్ధి కొరకు బీటి రోడ్లు నిర్మాణం తోడ్పడుతుంది- సుధాకర్ రెడ్డి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కృషితో ట్రైబల్ వెల్ఫేర్ శాఖలో బీటీ రోడ్లు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సోమవారం తెలిపారు. రూ 16 కోట్ల 40 లక్షలు పెద్ద గోపవరం - బంజారా.. రూ.60 లక్షలు.. కొత్త గోపవరం -బంజర రూ.9 కోట్ల ... జమలాపురం- రామాపురం రూ.6 కోట్ల 80 లక్షలు మంజూరు అయినట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు . గ్రామీణ రవాణా సౌకర్యం అభివృద్ధి కొరకు బీటీ రోడ్లు నిర్మాణం తోడ్పడుతుందని ఆయన అన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో మహిళలు నిరసన



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో రెండు నెలల నుండి మంచినీటి కరువు ఏర్పడడంతో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కాకరవాయి లో భారీ ఎత్తున మహిళలు గ్రామపంచాయతీ ఎదుట బిందెలతో నిరసన. తెలుపుతూ కాకరవాయి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం కాకరవాయి గ్రామ ప్రజలు ముట్టడించారు ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు కొత్తపల్లి వెంకన్న మాట్లాడుతూ వర్షాకాలంలోనే మంచినీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కాకర గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు

# మాజీ సర్పంచ్ ఇంటికి విద్యుత్ సరఫరా నిలిపివేత

**-రూ.53 వేల విద్యుత్ బిల్లు బకాయిలు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బా రావు ఇంటికి సోమవారం విజిలెన్స్ అధికారులు తహశీల్దార్ సిహెచ్ రమణి, ఏఈ తోకల మనోహర్, సిబ్బంది వచ్చి విద్యుత్ సరఫరాను నిలిపి వేయించారు. గత 2022 నుంచి ఇప్పటి వరకు విద్యుత్ బకాయిల కింద రూ. 53 వేలు చెల్లించాల్సి ఉందని, గతంలో కేసు కూడ నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. పలుసార్లు పెండింగ్ బిల్లు చెల్లించాలని చెప్పినా స్పందించక పోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపి వేసినట్లు పేర్కొన్నారు.

సూర్య
మంగళవారం 16 సెప్టెంబర్ 2025

## హాస్టల్లో వంట వండే కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి..!

### – సిఐటియు మండల కార్యదర్శి బాధావత్ శ్రీను

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



హాస్టల్లో వంట ఉండే కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని హాస్టల్లో పిల్లలకు వంట ఇబ్బందులు కలుగుతుందని సమయానికి భోజనాలు పెట్టలేక హాస్టల్ వార్డెన్లు ఇబ్బంది పడుతున్నారని అట్లాగే కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అట్లనే అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని కనీస వేతనం 18000 ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా సహకరించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా హాస్టల్లో శ్రీను తో పాటు హెచ్ఎం నెహ్రూ గారితో కలిసి భోజనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ కార్మికులతో ఐఎన్టియుసి సభ్యత్వం డ్రైవ్ ప్రోగ్రాం విజయవంతం

### -బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించే సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ పాల్గొన్నారు. తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఎల్లప్పుడూ పనిచేస్తుందని అన్నారు. సింగరేణి సంస్థలో సుమారు 25 ఇరువై ఐదు వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారన్నారు. సింగరేణి 136 సంవత్సరాల చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో , సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గత ఆర్థిక సంవత్సరం 5000 ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఇప్పించామన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకొని యూనియన్ ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు పిట్ సెక్రటరీలు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఆర్గనైజింగ్ సెక్రటరీలు , వివిధ కమిటీ నాయకులు , ఉద్యోగులు , కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు రామాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం శ్రీ వైష్ణవ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో జగన్మోహన్ రావు, చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ మురళీ ఆధ్వర్యంలో సాయంత్రం 5.30గంటలకు రామాలయం వద్ద "ఉట్టు కొట్టే"కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకున్నారు. యాదవ యువకులు ఉట్టి కొట్టేందుకు ఉత్సాహంగా ముందుకు రాగా సంబురంగా ప్రజలు చూశారు. కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# వృద్ధులు వికలాంగులకు పెన్షన్లు పెంచాలి..!

## –కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ 4000 నుండి రూ. 6000/- పెంచుతామని, అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ.2000/-నుండి రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు. కానీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవీ చేపట్టి 22 నెలలు గడిచినా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు. ఇది ఘోరమైన మోసం. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగులు, వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏ మాత్రం సరిపోవడం లేదు. దీని వల్ల వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజుల పాటు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు. అంగవైకల్యం, నిస్సహాయ స్థితి, నిరాదరణ వల్ల ఇప్పటికే ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దీన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. కనీసం సరియైన తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని గుర్తు చేస్తున్నాం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం చేయూత పెన్షన్లు పెంచాలని" పద్మశ్రీ లి మంద కృష్ణ మాదిగ గారి నేతృత్వంలో చేయూత పెన్షన్ దారుల బృందం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పర్యులు శ్రీగారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి పెన్షన్లను పెంచేలా చూడాలని వారిని కోరడం జరిగింది. అయినా ప్రభుత్వం నుండి ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదు.

కానీ తెలంగాణలో పెన్షన్ పెరగకపోవడం వల్ల పెన్షన్ దారుల మాత్రం అన్యాయానికి గురవుతున్నారు.కనుక ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్పందించి వికలాంగుల పెన్షన్ రూ 6000/-అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచాలని. అలాగే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో. వికలాంగుల పోరాట సమితి నాయకులు.సి ఎహె చ్ నాగభూషణం. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్. పగిడిపల్లి ప్రభాకర్ కే రాంబాబు. సెంటర్ వెంకన్న. గొడుగు రమేష్. భూక్య శంకర్. గుగులోతు కమిలి తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుకు యువత శక్తి భాగస్వాములు కావాలి... బండారు రమేష్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



దేశ భవిష్యత్తు కోసం బంగారు బాటలు వేయాలంటే యువత ఉన్నత చదువులతో పాటు,అన్ని రంగాల్లో సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణల కోసం ముందుకు పయనించి గొప్ప శక్తిగా భాగస్వాములు కావా లని సిపిఎం జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ బండారు రమేష్ ఆకాంక్షించారు. మండల పరిధిలో చిన్న మునగాల గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి చింతనిప్పు నరసింహారావు అధ్యక్షతన డివైఎఫ్ఐ యూత్ సమావేశం ఆదివారం రాత్రి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండారు రమేష్ హాజరై మాట్లాడుతూ యువత సృజనాత్మకతకు పునాది వంటి వారని,దాన్ని సాకారం చేసుకోవాలంటే విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో కూడిన ఉన్నత చదువులు చదివి, ఉన్నత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు.సమాజ ప్రగతి శక్తి చోదకాలైన సామాజిక,రాజకీయ,ఆర్థిక, విద్య వైద్య రంగాల్లో ప్రవేశించి, విప్లవాత్మకమైన, సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణలను ఆవిష్కరించి, దేశ భవిష్యత్ తరాలకు అందించే శక్తి భాగస్వాములుగా ఎదగాలని ఆకాంక్షించడంతో పాటు,యువతకు దిశా నిర్దేశం చేశారు. నేటి దేశ రాజకీయాలు ఎక్కడ చూసినా అవినీతికి పురుడు పోసుకుని అభివృద్ధికి ఆటంకంగా నిలిచాయని అందుకు నిదర్శనమే నేటి ప్రజల మధ్య కుల మత,జాతి, వర్గ విభేదాలు సృష్టిస్తూ దేశ ఉన్మాదంతో, పాటు వ్యక్తి ఉన్మాదాన్ని సృష్టిస్తుందని విమర్శించారు, నాటి స్వతంత్ర పోరాట సాధనలో ఆంగ్లేయుల చేతిలో మొట్టమొదటిగా ఉరి తీయబడ్డ కర్తార్ శరబ్ సింగ్,తో పాటు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు లు వంటి యువకుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర పోరాటానికి దేశ ప్రజలను సంఘటితం చేసిన వీరఘనత వారిదని కొనియాడారు. అటువంటి విప్లవ వీరులు ఎందరో దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహనీయుల ఆశయాలను ముందుకు కొనసాగించాల్సిన నేటి యువతపై ఉన్నా కూడా,వారు విద్యార్థి దశ నుండే క్రమశిక్షణను అవలంబించక మత్తు, వ్యసనాలకు బానిసలవడమే కాక కొందరు ఉన్మాదులుగా మారి హత్యలు, అత్యా చారాలు, దోపిడి దొంగతనాలు వంటి నేరమయ జీవితానికి అలవాటు పడి, సంఘ విద్రోహ శక్తులుగా మారుతూ, ఉండడం దురదృష్టకరం అని అన్నారు, నేటి యువతకు ఉన్నత భవిష్యత్తు తీర్చిదిద్దాలంటే, ముఖ్యంగా ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేస్తూ సంక్షేమలో భాగంగా ఉన్నత విద్యకు అత్యధిక నిధులు కేటాయించి, ఆరోగ్యకరమైన వనరులతో పాటు,విద్యార్థి దశ నుండే వారికి ఉన్నత విద్య అందేలా పటిష్టమైన చర్యలు చేపట్టి దేశ భవిష్యత్ తరాలకు యువత పునాదిగా ఉండేలా వారిని తీర్చిదిద్దేలా, తల్లిదండ్రులు, ప్రభుత్వం, సమాజం బాధ్యతతో కూడిన కృషి చేయాలని కోరినారు. యువకులైన ప్రతి ఒక్కరూ ఉన్నతంగా చదివి, ఉన్నత పదవులు అధిరోహించి, సన్మార్గంలో నడుస్తూ భావితరాలకు దిక్సూచిగా ఎదిగి, సమాజ ప్రగతికి, దేశ ప్రగతికి పాటుపడాలని ఆకాంక్షించారు. అనంతరం డివైఎఫ్ఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శులుగా గుడిమళ్ల మధు, గమిడి నరేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం చిన్నమునగాల గ్రామశాఖ సహాయ కార్యదర్శి కంపసాటి శివ,సభ్యులు తాత శేషయ్య,పాపగంటి ఆశీర్వాదం, గుడిమాళ్ళ దానెష్,కాస్తాల సురేష్ తాత నగేష్, పలువురు యువతీయువకులు పాల్గొన్నారు.

## కళాకారుల హక్కుల కోసం పోరాదాం...

### – ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారుల మండల మహాసభ పెనుబల్లి మండలం వి ఎం బంజర్ గ్రామంలో సప్తపది ఫంక్షన్ హాల్ సమావేశం తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శి వేముల సదానంద్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కళాకారులకు గుర్తింపు కార్డులు పింఛన్ హక్కులు కాపాడుటం కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారుతెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఉద్యమంలో కళాకారులు కీలక పాత్ర వహించారన్నారు. ఎందరో కళాకారుల జీవితాలు పేదరికంలో మగ్గుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అందుకే మన సమస్యలపై ప్రశ్నించడం పోరాటం మన హక్కు ప్రజల చైతన్య పరచడం మన బాధ్యతని అన్నారు. కళాకారులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నప్పటికీ మనకు ఒక గుర్తింపు లేక పింఛను లేక తింటానికి తిండి లేక అనేక ఇబ్బందులకు పడుతున్న కళాకారులు ఎందరో ఉన్నారన్నారు. వారందరి కోసం మన కళాకారుల హక్కుల పోరాటం కోసం పెనుబల్లి కళాకారులు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. కళాకారుల సమస్యలను పరిష్కరించాలని పెనుబల్లి తహసీల్దార్ నారాయణ మూర్తికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భోగి మోహన్ రావు, గుణగంటి లక్ష్మీనారాయణ, మిట్టపల్లి నాగమణి, మరిదు రజిని, గౌసుద్దీన్ డివిజన్ బాధ్యులు మండల బాధ్యులు పరిగడుపు రాములు, బల్లి అబ్రహం, కృష్ణవేణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ పంపిణి చేసిన జియం కృష్ణయ్య



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో 2025–26వ సంవత్సరానికి కేటాయించిన స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ ను సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో జీఎం కృష్ణయ్య పంపిణి చేశారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకొవాలని, అదేవిధంగా ఉత్పత్తిలో కూడా టీం స్పిరిట్తో పనిచేయాలని కోల్ ఇండియాలో ప్రతిభ కనపరిచిన ఇల్లందు ఏరియా క్రీడాకారులను అభినందించారు. 2025–26వ సంవత్సర క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు జియం చేతులమీదుగా డ్రెస్ మేటిరియల్ పంపిణి చేసారు. అదేవిధంగా ప్రతిఒక్క క్రీడాకారులు స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ సకాలంలో అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ యస్వోటు జియం జాకీర్ హుసేన్, ఏజిఎం ఐఇడి యం గిరిధర్రావు, డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం యఫ్ అండ్ ఎ మధుబాబు, ఏరియా స్టోర్ నాగేశ్వర్రావు, ఏరియా పర్చేస్ అధికారి దిలీప్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, ఏరియా క్రీడా సమన్వయకర్తలు కలవల వెంకటేశ్వర్లు, దాట్ల శ్రీకాంత్, కామరాజు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎఫ్డిఓ కోటేశ్వరరావు

**–రికార్డుల పరిశీలన,సిబ్బంది పనితీరుపై ఆరా**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు అటవీ శాఖ కార్యాలయాన్ని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజన్ అధికారి కోటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం మండల ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని సెక్షన్,బీట్ అధికారులతొ సమావేశమై వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంటేషన్ లోని పనులను పూర్తిచేయాలని,జిల్లా అటవీ శాఖ అధికారి సూచించిన విధంగా ప్రతిరోజు బీట్ పరిధిలోని అటవీని పర్యటించాలని సూచించారు.అటవీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ప్లాంటేషన్ లను పరిరక్షిస్తూ కొత్తగా అడవిలో పోడు సాగు జరగకుండా చూడాలన్నారు. అటవీ చట్టాలను ఉల్లంఘించి జరిగే కార్యక్రమాలను ఉన్నత అధికారుల దృష్టికి తేవాలని ఎఫ్డిఓ కోటేశ్వరరావు సూచించారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు మల్లయ్య, హనుమంతు, నాసర్ భీ,హారిక,బీట్ అధికారులు కిషన్, నరసింహారావు,రేఖ, రహీమ్, విజయలక్ష్మి, శ్రీలత, చింత వెంకటేశ్వర్లు,శ్రావణ్,శరణ్ పాల్గొన్నారు.

# మెరుగైన సమాజం ఏర్పాటుకు ఉపాధ్యాయులే కీలకం

**–మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**






**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మేరుగైన సమాజ నిర్మాణం జరగడానికి, అలాగే శాస్త్ర సాంకేతిక రంగాలన్నిటిలో కూడా ముందడుగు పడాలంటే కేవలం ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యమవుతుందని పాల్వంచ మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి వెల్లడించారు. పాల్వంచ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన 21 మంది ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాల్వంచలోని బొల్లూరు గూడెం ఉన్నత పాఠశాలలో సోమవారం సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని టికన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని ఉపాధ్యాయుల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజ నిర్మాణానికి పాటుపడుతున్నారని అలాంటి ఉపాధ్యాయులను ఉత్తమమైన వారిని ప్రతి సంవత్సరం ఎంపిక చేసుకొని సన్మానం చేసుకోవడం గర్వించదగిన విషయమన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక చేసిన జి. రత్నకుమారి, పి. కమలాకర్, వి లక్ష్మి, బి.మాధవి, కె. కృష్ణమూర్తి, పి. అరుణ, బి. నాగ మహాలక్ష్మి, ఎస్. రావరావు, వి.ఉమా రాణి, ఎం.సందీప్, బి. అనురాధ, కె. సుధాకర్ ,బి. శ్రీనివాస రావు, యు.ప్రవీణ్ కుమార్, పి. లీలా మాధురి, టి. శ్రీనివాస రెడ్డి, ఎ.వాత్సల్య, కే.పద్మజ ,ఎన్. రాము,ఎండీ షాజియా తబస్సుమ్, జె. రామ్ ప్రసాద్ లకు ఆయన చేతుల మీదుగా శాలువాలు కప్పి మోమెంటులను అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్మూర్తి, మాధవరావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రకాష్ రావు, పద్మలత, కుమారి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆస్పత్రి టెక్నీషియన్ పై కేసు నమోదు



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–**భద్రాచలం పట్టణంలో ఓ ప్రముఖ ప్రైవేటు ఆస్పత్రిలో ఎక్సరే విభాగం టెక్నీషియన్ గా పనిచేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే..ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మహిళ భద్రాచలం పట్టణంలో బస్టాండు వెనుక భాగంలో ఉన్న ఓ ప్రముఖ ప్రైవేటు ఆస్పత్రికి వైద్య కోసం వచ్చింది. ఆ మహిళను పరిశీలించిన ఆసుపత్రి వర్గాలు ఎక్స్ రే తీయించాలని సూచించారు. ఈ నేపథ్యంలో అదే ఆసుపత్రిలో ఎక్స్ రే విభాగం టెక్నీషియన్ దగ్గరికి మహిళా వెల్లగా ..ఇదే అదునుగా భావించిన టెక్నీషియన్ మహిళను కోరిక తీర్చాలని లైంగికంగా వేధించాడని, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఆ బాధ్యురాలు అదే ఆసుపత్రి వర్గాలకు తెలియజేసింది. ఆసుపత్రి సిబ్బంది పట్టించుకోక పోవడంతో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.బాధితురాలు ఫిర్యాదు అందుకున్న పట్టణ సీఐ నాగరాజు వెంటనే అతనిని అదుపులు తీసుకొని కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

# అర్హులైన వారందరికి పెన్షన్లు ఇవ్వాలి

**–విహెచ్ పిఎస్, ఎమ్ఆర్ పిఎస్ సంఘాలు తహసిల్దార్ కి వినతి పత్రం**



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** తహసిల్దార్ కార్యాలయం ఎదుట వి హెచ్ పి ఎస్, ఎమ్ ఆర్ పి ఎస్ సంఘాలు ర్యాలీ నిర్వహించారు.వికలాంగుల పెన్షన్లు రూ 6 వేలు ఇవ్వాలని మరియు,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత దారులు, ఇతర పెన్షన్లు అన్నీ రూ 4వేలు, కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15వేలు ఇవ్వాలని అశ్వాపురం మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట వికలాంగుల కుల పోరాట సమితి (విఎచ్పిఎస్), చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. అర్హులైన వారందరికీ తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తదనంతరం తహసిల్దార్ మణిధర్ కు వినతిపత్రం అందించారు. సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఆర్ ఐ లు లీలావతి, లావణ్య, వివిధ సంఘాల నాయకులు, వికలాంగులు, పెన్షన్ దారులు, మహిళలు , వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

**–అధ్యక్ష, కార్యదర్శులుగా శివరాత్రి ఎల్లయ్య, రాసపెల్లి శ్రీను**



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే కోరం క్యాంప్ కార్యాలయం నందు ఐఎన్టీయూసీ అనుబంధంగా జరిగింది. పట్టణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా శివరాత్రి ఎల్లయ్య, రాసపల్లి శ్రీనులు ఎన్నికయ్యారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షుడిగా వేమూరి రామన్న, ఉపాధ్యక్షులుగా బత్తుల వెంకటనారాయణ, బెల్లంకొండ రవి, సహాయ కార్యదర్శులుగా తుర్క శ్రీను, సదానందం, హామీదా, ప్రచార కార్యదర్శులుగా తుంగపల్లి మహేష్, రక్షన్ కుమార్, కోశాదికారిగా కుక్క వెంకటస్వామి ఎన్నికయ్యారు. అదేవిధంగా కమిటీసభ్యులుగా దేవా, రాములు, సుగుణ, శ్రీను, బత్తుల సతీష్, వెంకటేష్, వాసుదేవ్, వెంకట్రావు, నర్సయ్యలు ఎన్నుకోబడ్డారు. ఈ మేరకు జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే కనకయ్య, పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్ కార్మికులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 16, సెప్టెంబర్ 2025

# ఈనెల 18న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చెయ్యండి

**-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**




కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- ఆంధ్రలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరగనున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేబీపీ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనే కూటమి ప్రభుత్వ కపట నాటకాలను బహుజన సమాజం ఎండగట్టాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వైద్య విద్యార్థుల జీవితాలతో ఆటలాడటం సమంజసం కాదన్నారు. ఆంధ్రాలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ పరంగా సంక్రమించిన రిజర్వేషన్లు భవిష్యత్తులో ఎత్తివేసే కుట్రలో భాగంగా 12ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తుందని దీన్ని తిప్పి కొట్టాలని అందులో భాగంగా జేబీపీ జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ చేయనున్న మహాధర్నా కార్యక్రమమనికి వందలాది మంది హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం 6గంటలకు కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుండి భారీ వాహన శ్రేణితో ర్యాలీగా విజయవాడ ధర్నా చౌక్ వద్దకు బయలుదేరడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ధనుంజయ్, బాబీ, మురళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే



అశ్వారావుపేట టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టీవీఎస్ షోరూంలో అశ్వారావుపేట ఇంజనీర్స్ ఎల్ శ్రీనివాసరావు ఏఈఈ , పామాయిల్ ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగబాబుని ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ సేవ స్ఫూర్తిని లైన్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు. ఈకార్యక్రమానికి అధ్యక్షుడిగా అడ్వకేట్, సీనియర్ లాయర్ లక్కినేని నరేంద్రబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ ప్రకాష్ రావు కంచర్ల రామారావు కంచర్ల రమేష్ కోటగిరి మోహన్ రావు, లైన్స్ క్లబ్ సెక్రటరీ బలమూరి సూర్య, రావుజోనల్ చైర్పర్సన్ లయన్ దోబుగుంట్ల దుర్గారావు, పాల్గొన్నారు.

## జెఎంప ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**-ప్రారంభించిన దుర్గారాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని బాబు క్యాంప్ పంచాయతీ పరిధిలోగల జేఎంప ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను వైభవంగా నిర్వహించడం జరిగింది. దాదాపు రూ 10 లక్షల ఖర్చుతో భక్తులకు భక్తిని సృష్టించే విధంగా నూతన సెట్టింగ్లతో భారీ విగ్రహంతో రూపొందించడం జరిగింది. అనునిత్యం పూజలు పురస్కారాలతో ప్రజల మన్ననలను పొందారు. సోమవారం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో దాదాపు 15 వందల మంది భక్తులకు నారాయణ సేవ అన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దుర్గారాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, యాంద్రా మహేష్, పెద్దలు, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.జేఎంప కమిటీ ఆధ్వర్యంలో 19 సంవత్సరాల కాలంగా వినాయక చవితి ఉత్సవాలను జరపడం విశేషం.ఈ ఉత్సవాలలో హిందూ ముస్లిం క్రిస్టియన్ తదితర మతాల యువత ఐక్యమత్యంగా ఉండడం మరో విశేషం.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు

**-ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జారె ఆదినారాయణ, చైర్మన్ చీకటి కార్తీక్**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- నిజామాబాదులో ఈనెల 25 నుండి 28 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ బాలబాలికల సెలక్షన్ కు జిల్లా నలుమూలల నుండి 300 మంది క్రీడాకారులు హాజరైయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ హాజరై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే స్వాతిముత్యం, కబడ్డీ అసోసియేషన్ ట్రెజరర్ కూరాకుల నరేష్, సెలక్షన్ కమిటీ ఈసం లక్ష్మీ నారాయణ, రాంబాబు, హతి రామ్, సిహెచ్ రాంబాబు పాల్గొన్నారు.



## పెన్షన్ పెంచాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**-తహశీల్దార్ కు వినతిపత్రం అందించినపెన్షన్ హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పీఎస్**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - వికలాంగ,వృద్ధాప్య,వితంతు పెన్షన్లను పెంచి ఇవ్వాలని సోమవారం జూలూరుపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఫెన్షన్ హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెంగల గురునాథం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య,వితంతువులకు చేయూత పెన్షన్ రూ 2వేల నుండి 4వేలు, వికలాంగులకు రూ 4వేల నుండి రూ 6 వేలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్నా..నేటికి పెన్షన్ పెంచకపోవడం వంచనకు గురి చేయడమేనని అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 2 నెలలుగా రాష్ట్రంలో ఫెన్షన్ పెంచాలని ఆందోళనలు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చీమ కుట్టినట్టుకూడా లేదన్నారు. ఇప్పటికైనా వికలాంగ, వృద్ధాప్య, వితంతు ఫెన్షన్లు పెంచాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని చెంగల గురునాథం పేర్కొన్నారు.అనంతరం మండల తహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందచేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దెబ్బిందుల సాయి కుమార్, బిక్షం, బాలు, గార్లపాటి కృష్ణ, సృజన్, వెంకట్, వికాస్, బద్రి, శివకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కుసన వీరభద్రం



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం హైదరాబాదులోని చంద నగర్ లో ఐకన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో గొట్టుముక్కుల సురేష్ సుప్రియ దంపతుల ముద్దుల కుమారుడు నూనేష్ మొదటి జన్మదిన వేడుకలకు కూసన వీరభద్రం హాజరై చిన్నారికి అక్షింతలు వేస్తూ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల కోటేశ్వరరావు , కూసన దీపిక , గొట్టుముక్కల దశరథం దంపతులు , గొట్టిముక్కల తిరుపతయ్య, అనిత , బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా కోసం వచ్చిన రైతులకు భోజన వసతి కల్పించిన కాంపల్లి కనకేష్



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- సుదూర ప్రాంతాల నుంచి యూరియా కోసం పాల్వంచ సొసైటీ కార్యాలయానికి వచ్చిన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందులో ప్రధానమైనది భోజనం వారికి అందుబాటులో లేకపోవడం. ఈ సమస్యను గుర్తించి వారికోసం పాల్వంచ బీఆర్ఎస్ నాయకులు కనకేష్ సోమవారం నుండి రైతులకు ఉచితంగా భోజన సదుపాయం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఒంటిగంటకు సొసైటీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఆదివాసి చట్టాలను కాపాడుకునేందుకు యువత ముందుకు రావాలి

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- అంతరించిపోతున్న ఆదివాసి హక్కులు చట్టాలు జీవోలు సంస్కృతి సంప్రదాయాలు, అస్తిత్వాన్ని, కోయ భాష పరిరక్షణకు ప్రతి ఆదివాసి నాయకులు చదువుకున్న యువతి యువకులు పార్టీలకు అతీతంగా ఆదివాసి రాజకీయ నాయకులు ముందుకు రావాలని ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ అన్నారు. సోమవారం పాల్వంచ మండలం కొమురం భీం కార్యాలయంలో సీనియర్ గోండ్వానా సంక్షేమ పరిషత్ జాతీయ అధ్యక్షులు ఉద్యమ నాయకులు సొందె వీరయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో ఆదివాసి యువత పాల్గొనాలని విజయం సాధించాలని వలసవాదుల వల్ల నష్టపోతున్న పరిస్థితులను ప్రతి ఒక్క ఆదివాసి గుండెల్లో వివరించాలని ఆదివాసి ఐక్యతతో ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్,మండల నాయకులు పద్దం నాగరాజు, పూనేం నాగేశ్వరావు,మాజీ ఎంపీపీ వర్స నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మాకు ఇంటి నంబర్లు, మౌలిక సౌకర్యాలు కేటాయించాలి - టీఏజీఎస్





**ఇల్లందు, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలం సిఎస్పీ బస్తీ గ్రామపంచాయతి రాజీవ్ నగర్ గ్రామంలో గత ఎనిమిది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజనులకు ఇంటి నంబర్లు కేటాయించి కరెంట్, మంచినీరు, రోడ్డు, సైడ్ కాలవలు వంటి మౌళిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ భద్రాచలం ఐటీడిఏ పి. ఓ కు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టిఏజిఎస్) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వజ్జా సురేష్, మండల కార్యదర్శి కొడెంబోస్ లు మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాల క్రితం రాజీవ్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఫేస్ రెండు కింద ఆదివాసి గిరిజనులకి ఇళ్లస్థలాలకు పట్టాలు ఇచ్చారని స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించకపోవడం వలన గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఆ స్థలంలోనే ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారని వారికి నేటి వరకు ఇంటి నెంబర్లు కేటాయించకపోవడం వలన ప్రభుత్వం అందించాల్సిన మౌలిక సౌకర్యాలు అందడం లేదని తక్షణమే వారికి ఇంటి నెంబర్లు కేటాయించి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. కరెంట్ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని రాత్రిళ్ళు పాములు, తేళ్లు వంటి విష జీవలతో భయందోళన చెందుతున్నారన్నారు. కరెంట్ కావాలంటే ఇంటి నంబర్లు కావాలని ఇంటి నంబర్లు ఉంటేనే విద్యుత్ మీటర్లు ఇస్తున్నారని కాబట్టి తక్షణం ఇంటి నంబర్లు కేటాయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్బంగా పి.ఓ మాట్లాడుతూ అధికారులను పరిశీలనకు పంపిస్తామని తెలియ చేయడం జరిగింది. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో టిఏజిఎస్ జిల్లా నాయకులు కుంజా శ్రీను,తాటి కుమారి, తోలేం కుమారి, కుంజా మహేశ్వరి, సంతోష, పెనక ప్రశాంత్, సూర్నపాక లత, పాయం నాగమ్మ, జ్యోతి, స్రవంతి, పూనెం భవాని,ఈసం లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడ, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ విశేషకృషి

**-సింగరేణిలో అవినీతికి కల్వకుంట్ల కుటుంబమే కారణం**
**-బొగ్గుగనుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా చేసి బ్లాకులు బినామీలకు వెళ్ళేలా చేయడంలో పరోక్షంగా కవితే కారణం**
**-కార్మిక సమస్యలను గాలికొదిలేసిన ఏఐటీయూసీ**
**-మా యూనియన్ నాయకుని జోలికొస్తే ఖబడ్దార్**
**-ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జేవీ**




**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో అవినీతిపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఐఎన్టీయూసీ ఇల్లందు ఏరియా రథసారథి జే.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విషయమై ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..ఆనాడు పదేళ్లు టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న కవిత సింగరేణిని వంచించి జలగలా కార్మికుల రక్తం పీల్చారని దానిఫలితంగా మీ కోల్ బెల్ట్ ఎమ్మెల్యే, ఎంపీలను చిత్తుగా ఓడించి గుర్తింపుసంఘం ఎన్నికల్లో మీ యూనియన్ కు కనీసం పోటీ చేయనిస్థితికి తీసుకువచ్చిన విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఇది మీ యూనియన్ నేతల అవినితీకి తార్కాణం అని పేర్కొన్నారు. ఆనాడు పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్న మీరు కేంద్రం తెచ్చిన ఎంఎండీఆర్ చట్టానికి కుట్రపూరితంగా మద్దతు తెలిపిన వ్యక్తి కల్వకుంట్ల కవిత కాదా అని బొగ్గుగనుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా చేసి మీ పార్టీ బినామీలకు బ్లాకులు వెళ్ళడంలో పరోక్షంగా వ్యవహరించింది ఆనాడు పదేళ్లు అధికారంలో ఉండి మీ యూనియన్ గౌరవాధ్యక్షురాలిగా ఉన్న కవితే సూత్రధారి అని ఆరోపించారు. కవిత, బీఆర్ఎస్ చేసిన ఈ చర్యతో సింగరేణి సంస్థకు దాదాపు అరవైవేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఇది తమరి వైఫల్యం కాదా అని వారు ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు పదేళ్ళు గుర్తింపుసంఘంగా అధికారంలో ఉండి కార్మికులకు తమరేం చేశారో బాహాటంగా చెప్పాలని అదేవిధంగా శ్రీరాంపూర్ సభలో మీ తండ్రి కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని ఇలా చెప్పుకుంటూపోతే కార్మిక వ్యతిరేక చర్యలు అనేకం చేశారని అటువంటి మీరు సింగరేణి సంస్థపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చాకనే గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డుస్థాయి లాభాలు, ఉత్పత్తి, రవాణా జరిగిందని కార్మికనేత జే.వెంకటేశ్వర్లు తెలిపారు. మీ ప్రభుత్వం చేయలేనిది కేవలం మాప్రభుత్వం ఏర్పడ్డ నలభై రోజుల్లోనే చేసిందని తెలిపారు. అదేవిధంగా గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ కార్మిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని డిపెండెంట్ ఉద్యోగాలు తదితర పనుల్లో వసూల్ల పర్వానికి తెరలేపిందని ఆరోపించారు. ఏఐటీయూసీ గెలిచాక 8నెలల వరకు కూడా పత్రం తీసుకోకుండా కార్మిక సమస్యలను గాలికొదిలేసి ఇప్పుడు కూడా ఏమీచేయలేక చేతులెత్తేసిందన్నారు. అసలు అనైతికంగా బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ తో పొత్తు పెట్టుకొని గెలిచిన గెలుపు ఓ గెలుపెనా అని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టుల ముసుగులో కోట్లకు పడగలెత్తిన చరిత్ర ఏఐటీయూసీదని కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటం కొనసాగిస్తున్న చరిత్ర జనక్ ప్రసాద్ నేతృత్వంలోనీ ఐఎన్టీయూసీ యూనియన్ దని కార్మికనేత పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాల కొరకు ఎవరితో పడితేవారితో అంటకాగి సిద్ధాంతాలను పక్కనపెట్టి మీ యూనియన్ నాయకులు కార్మిక సమస్యలు లేని సింగరేణి సంస్థ ధ్యేయంగా పోరాడుతున్న మా నాయకులు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తమ కార్యకర్తలు, కార్మికులు తాటతీస్తారని వ్యాఖ్యానించారు. సింగరేణి సకల జనుల సమ్మెలో ఐఎన్టీయూసీ కీలకపాత్ర పోషించిందని జనక్ ప్రసాద్ కృషితో వేజ్ బోర్డు సాధ్యమందని గుర్తుచేశారు. ఇలా చెప్పుకుంటూపోతే సింగరేణి సంస్థలో అనేక సమస్యలపై పోరాడి కార్మికులకు తమ యూనియన్ మేలు చేకూర్చిందనీ వివరించారు. కార్మిక సమస్యలను పట్టించుకోకపోగా ప్రాతినిధ్య సంఘంగా కార్మికుల పక్షాన నిలబడ్డ తమపై లేనిపోని అక్కసు గక్కుతూ పసలేని విమర్శలు చేస్తోందని ఇటువంటి విమర్శలు కార్మికులు పట్టించుకునే స్థితిలో లేరని కార్మికులు తమపక్షానే ఉన్నారని ఐఎన్టీయూసీపై బురదజల్లే ప్రయత్నాలు మాని ఇకనైనా కార్మిక సమస్యలపై దృష్టి సారించాలని కార్మికనేత జేవీ హితవు పలికారు. కార్మిక డిపెండెంట్ ఉద్యోగుల వయోపరిమితి 35-40 ఏళ్లకు పెంచడం, కార్మికులకు 1కోటి రూపాయల ప్రమాదబీమా, బీసీ లైజనింగ్ అధికారుల నియామకం, థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ఒప్పందం, రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్, త్వరలో హైదరాబాదులో సుపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, సోలార్, అంతేకాకుండా కాంట్రాక్టు కార్మికులకు రూ 40లక్షల ప్రమాదభీమా, సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఐదువేల బోనస్ అందజేసి ప్రభుత్వ అనుబంధ తమ ఐఎన్టీయూసీ కార్మిక పక్షపాతిగా కార్మికుల గుండెల్లో నిలిచిందని స్పష్టం చేశారు. ఎవరెన్ని విమర్శలు చేసినా కార్మికులు పట్టించుకునే స్థితిలో లేరని ఐఎన్టీయూసీ వైపే కార్మికలోకం ఉందని, సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వ అనుబంధ తమ ఐఎన్టీయూసీ యూనియన్ అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడుతుందని సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో ముందంజలో ఉంటుందని ఇంకోసారి స్వార్థ ప్రయోజనాల కొరకు సింగరేణిసంస్థను, తమ యూనియన్ పై బద్నాం చేసేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఖబడ్దార్ అంటూ కార్మికనేత జే.వెంకటేశ్వర్లు హెచ్చరించారు.

# ఎంపీపీయస్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలం పరిధిలో ,మల్లెల మడుగు గ్రామ పంచాయతీలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను పాఠశాలనుజిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో రిసోవ సెలవుల్లో విద్యార్థులు విత్తన సేకరణలో జిల్లాలో మొదటి స్థానంలో ఈ ప్రాథమిక పాఠశాల గుర్తింపు పొందడం ఈ మండలానికి, గ్రామానికి గర్వకారణమని,360 రకాల విత్తనాలు, 440 కేజిలు సేకరించడం జరిగింది అని, ఇందుకోసం ఈ పాఠశాల స్టాప్ అందరు కృషి చేశారని అభినందించారు. గతంలో ఈ కృషికి బహుమతులను అందించామని తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి ఈ పాఠశాల పేరు ప్రఖ్యాతులను రాష్ట్రంలోనే గుర్తింపు పొందేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి, ఎంపిడిఓ రవీంద్ర ప్రసాద్, ఎంపీ ఓ ముత్యాలరావు, గ్రామ కార్యదర్శి జ్యోతిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలువ విమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా



ఇల్లందు, ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి టీచర్లు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికిని వినతి పత్రం సమర్పించారు.అనంతరం ప్రాజెక్టు అధ్యక్షులు కల్లేపల్లి మరియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈసం వెంకటమ్మ సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ పిఎం శ్రీ, ఫ్రీ ప్రైమరీ లను అంగన్వాడి సెంటర్ ద్వారానే నిర్వహించాలని ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలని మిగిలిన యాప్ల ఒకే యాప్లో ఉంచాలని అంగన్వాడీ టీచర్లకు 5జి సెల్ ఫోన్లు దానికి సరిపడా నెట్ ను అందించాలని కోరారు.అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ రూ 18 వేల వేతనం చెల్లించాలని, అధికారుల సర్వేల ఒత్తిడి తగ్గించాలని, నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని పై అధికారుల వేధింపులు ఆపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి అరెం అరుణ సంయుక్త కార్యదర్శి బీ దేవేంద్ర, ఫాతిమా,చింతా రాంబాయి, కుమారి, దీప్తి, పద్మ, పార్వతి, సుభద్ర, ఆలేటి సంధ్యా, దయావతి రమకుమారి, అలివేలు మంగ, కే అరుణ, నక్క సుశీల, ఏ వసంత, దేవమణి, తాటి వరలక్ష్మి, జి పద్మ పాల్గొన్నారు.

# విరభద్రాపురం డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి

### -ఎంపీడీఓ రవికి వినతిపత్రం ఇచ్చిన గ్రామ ప్రజలు

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తాళ్లూరు రవికి గ్రామస్తులు వినతిపత్రం అందించారు. సోమవారం మండల అధికారికి తమ గ్రామ సమస్యను వివరిస్తూ గ్రామంలో చర్చి వద్ద నుంచి కల్వర్టు వరకు గతంలో సైడ్ డ్రైనేజ్ నిర్మించారని, డ్రైనేజ్ పూర్తిగా మట్టితో పేరుకుపోయి ఉందని తెలిపారు.డ్రైనేజ్ మట్టితో మూసుకుపోయి ఉండడంతో వర్షాలకు వరద నీరు తమ ఇళ్లలోకి చేరుతుందని,తద్వారా తమ ఇళ్ల పరిసరాలు బురదమయం అవుతున్నాయని పేర్కొన్నారు. మురుగు నీరు నిలిచి ఉండడంతో దుర్గంధం వెదజల్లుతూ దోమలు వ్యాప్తి చెంది గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నామని వివరించారు. తమ గ్రామంలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు.మండల అధికారులు చొరవ చూపి తమ గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీడీవోను కోరారు.ఈ కార్యక్రమంలో నరసింహారావు, నరేష్, సుజాత, వసంత, రమాదేవి, కోటమ్మ, సరోజిని, నరేందర్, సాయికుమార్, సురేష్, లక్ష్మీనారాయణ, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ లో కదలని అధికారులు

**-సమస్యల వలయంలో 58 డివిజన్**
**-మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 58 డివిజన్ (పాత 35 వార్డ్) లోని వివిధ సమస్యలపై ఆర్డీ. ఓ మధు కి తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి ఫిర్యాదు చేశారు. నాలుగు నెలలుగా కదలని స్వచ్ఛ ఆటో వెంటనే మరమ్మత్తులు చేయించి వార్డ్ లో ఆటో తిరిగే విధంగా చర్యలు తీసుకోవాలని బండారి కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, రసాయనిగా పిచికారి మందు చల్లాలని కోరారు.వార్డులో సరైన క్లీనింగ్ లేక పర్యవేక్షణ లేక చెత్త తో డ్రైన్లు సరిగా క్లీన్ లేకపోవడం వల్ల, శానిటేషన్ కార్మికులు సరిగా రాకపోవడం వల్ల వార్డ్ ఇబ్బంది గా ఉంది వెంటనే పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.వార్డులో డ్రైన్ల నిర్మాణం కోసం రూ 40 లక్షల టెండర్ జరిగి మూడు నెలలు అవుతున్నాయి అధికారం నిర్లక్ష్యం వల్ల పనులు మొదలు కావడంలేదని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ పనిలో భాగంగా రోడ్డు వెడల్పు చేస్తూ కొన్ని నిబంధనలు పాటించకుండా ఒక్కో దగ్గర రోడ్డు వెడల్పు ఒక దగ్గర చిన్నగా వేయడం చేసి ప్రజలకు ఇబ్బంది గురి చేస్తున్నారని తెలిపారు.కొన్నిచోట్ల రోడ్డు వెడల్పు చేసి ర్యాంపులు కట్టకుండా వదిలేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు గురి అవుతున్నారని తెలిపారు.సమస్యలపై వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకొని పనులు కొనసాగించాలని డ్యూటీ పనులను పారదర్శకంగా చేయాలని బండారి కోరారు.

# నేడు మండలపరిధిలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో సుమారు రూ 1కోటిన్నర నిధులతో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు గాను మంగళవారం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పర్యటనను విజయవంతం చేయాలని శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ కోరారు. దీనిలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగే ప్రాంతాలను సోమవారం అయన పరిశీలించారు. అనంతరం లగడపాయి మాట్లాడుతూ శ్రీనగర్ కాలనీలోని మొదటి రెండవ వీధిలోని రోడ్డు డ్రైనేజీలు శంకుస్థాపన ప్రారంభోత్సవంతో పాటు, మూడవ వీధిలో భగీరథ పైప్ లైన్ శంకుస్థాపన, ఇందిరానగర్ కాలనీలోని ప్రధాన డ్రైన్ శంకుస్థాపన. శ్రీనగర్ కాలనీలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారి సిసి రోడ్డు శంకుస్థాపన రేషన్ షాపు రోడ్డులోని సీసీ రోడ్డుకు శంకుస్థాపన,సాయి నగర్ బోర్ పైప్లైన్ శంకుస్థాపన, బతుకమ్మ ఘాట్ శంకుస్థాపన,కార్యక్రమాలకు ప్రజలు మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మూల్పురి ప్రసాద్ మాజీ వార్డు సభ్యులు తేలిక పుల్లయ్య , ధరావత్ నాగేశ్వరరావు పంచాయతీ సెక్రటరీ వంశి కృష్ణ పాల్గొన్నారు.

# సీతారాం పట్నంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే కూనంనేని

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని సీతారాం పట్నంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్నా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేనీ సాంబశివరావు పాల్గొన్నారు. వారితో పాటు సీపీఐ పార్టీ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ సాబిర్ పాషా, పాల్వంచ మండల నాయకులు ముత్యాల విశ్వనాథం, పూర్ణ, జములయ్యా, ఇతర సీపీఐ పార్టీ నాయకులు ఎస్సి , ఎస్టి పరిరక్షణ సమితి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భావ్ సింగ్ జన్మదిన వేడుకలు



ఇల్లందు, ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ ఉద్యమ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ సభ్యుడు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఆజ్మీర భావ్ సింగ్ నాయక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమనేత, ఫౌండర్ మాట్లాడుతూ నిండుగా నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఏటా పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని కోరుకుంటూ , వారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సుదర్శనం రంగనాథ్, పార్టీ పట్టణ నాయకులు నభి తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా సేవ రత్న అవార్డు-2025 పొందిన సెంట్ మేరీస్ విద్యార్థిని



కొత్తఉడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )- విజయవాడలో జరిగినటువంటి మదర్ సర్వీసెస్ సొసైటీ 3వ వార్షికోత్సవం సందర్భంగా.... మొక్కలను నాటుతున్నటువంటి సెంట్ మేరీస్ హైస్కూల్ స్టూడెంట్ కె.పారుల్ మదర్ తెరిసా సేవ రత్న అవార్డు-2025ని. సేవా సంస్థ ఫౌండర్ మల్లాది ప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా పారుల్ మాట్లాడుతూ తనకు ఓపిక ఉన్నంతకాలం చదువుకుంటూ మొక్కలు నాటుతానని తెలిపారు. తనకు హరిత దీక్ష ఇచ్చినటువంటి మొక్కల రాజశేఖర్ కి రుణపడి ఉంటానన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

పాల్వంచ,సూర్య ( మేజర్ న్యూస్) పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో సీతారాం పట్నంలో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు,సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ సాబిర్ పాషా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఆయన రాసిన రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాన్ని తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంపట్నం యువత, మహిళలు, పాల్వంచ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

